కంపెనీ: "Arulmari"
శ్రీ జోతీ వేస్ట్ పేపర్ కంపెనీ,
బ్రాంచి: 15-6-513/5 బిగం బజార్ రోడ్
కమాల్ బాజాదేవిడి, హైదరాబాద్
పాత న్యూస్ పేపర్లు, ప్యాకింగ్ కాగితం,
చిత్తుకాగితముల వర్గీకరణ చేయువారు
హెడ్ ఆఫీసు: 21, అన్నాపిళ్ళై వీధి, మద్రాసు-1.
ఇతర బ్రాంచీలు: దిండిగల్లు, తిరుచెంద్రం, బెంగుళూరు.

Regd. No. M. 1118

సంపుటం 47 సంచిక 111

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

కుమ్మ సమస్త మేహవ్యాధులకు
మొదటినెలలోనే 4% నివారణ!
బొల్లికి కూడ గ్యారంటీ!!!
మాలెపిన్నా అమోఘజౌషధం
వివరములకు:- గ్రంథే రఘురామ గుప్త,
అమర జ్యోతి ఫార్మాడక్ట్స్,
మార్కాపురము. - కర్నూలు జిల్లా.

గురువారం 21-7-1960 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

భద్రాద్రి రామాలయం పునాదులకంటా పడగొట్టి కట్టాలనే నిర్ణయం

సంప్రదాయంకాని, శాస్త్రంకాని అడ్డురాదని ఆలయోద్ధరణ సంఘం అభిప్రాయం

పట్టణాభివృద్ధిశాఖాధికారిచే పునరుద్ధరణ కార్యక్రమం అంచనాలు, ప్లాను తయారు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జులై 20: భద్రాచలంలో శ్రీ రామదాసు కట్టించిన శ్రీ సీతారామచంద్రమూర్తి వారి ఆలయాన్ని పూర్తిగా పడగొట్టించి కొత్తగా కట్టించడానికి సంప్రదాయంగాని, శాస్త్రంగాని అడ్డురావని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయోద్ధరణ సంఘమువారు నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

భక్తుల నుంచి, వివిధ స్థలాల నుంచి వసూలు చేస్తున్న 24 లక్షల రూపాయలు వెచ్చించి, సరికొత్త ఆలయాన్ని, యాత్రికులకు వసతులు నిర్మిస్తేనేగాని ఆ మొత్తము సార్థకమైనట్లుగాదని వారి భావముగా కనిపిస్తున్నది.

దేవాలయ ఉద్ధరణ సంఘమువారు తిరుపతి సింహాచలములలోవున్న ఇద్దరు ఆగమ శాస్త్రవేత్తలను, దేవకోట వాస్తవ్యులైన ఒక స్థపతిని, తిరుపతి దేవస్థానము ఇంజినీరును, ఇద్దరు ముగ్గురు హరిజన కుటుంబములను దేవాలయాభివృద్ధి ఉద్యోగులను, భద్రాచలం ఆలయం ప్రధాన అర్చకులను సంప్రదించారు. అనంతరం పట్టణాభివృద్ధిశాఖ సంయుక్త కార్యదర్శి పునరుద్ధరణ కార్యక్రమానికి అంచనాలు, ప్లానులు తయారు చేయించారు.

గర్భాలయ పునర్నిర్మాణం

ఇప్పటి పథకము ప్రకారము గర్భాలయాన్ని మాడా కొత్తగా కట్టుతారు. ఏడు అడుగుల చతురస్రముగావున్న గర్భాలయాన్ని 8 అడుగుల పొడవు రెండుం పావు అడుగుల వెడల్పుచతురస్రముగా పునర్నిర్మాణము చేస్తారు. 18 అడుగుల నుంచి 31 అడుగులకు శాని ఎత్తును పెందుతారు. అనగా గర్భాలయం ఎత్తు 18 అడుగుల పెంచుతారన్నమాట. గర్భాలయం కట్టేముందు ఆలయంలోని మూలవిరాట్ లకన తీసి సత్యనారాయణస్వామి ఆలయంలోనో మరో ఆలయంలోనో పెట్టి పూజలు చేస్తారు. శ్రీ సీతారామ లక్ష్మణస్వామి మూలమూర్తులకు ఇనుప కటకటాలపెట్టె తయారుచేయించి గర్భాలయం కట్టేటప్పుడు గూడా పూజలు చేయిస్తారుట.

అంతరాలయం

ఇక అంతరాలయం సంగతి 7 అడుగుల పొడుగు 6 అడుగుల వెడల్పువున్న అంతరాలయమును 14 అడుగుల 6 అంగుళాల పొడవు, 8 అడుగుల 8 అంగుళాల వెడల్పుగలదానిగా పునర్నిర్మిస్తారు.

ముఖమండపం

రామదాసుగారు కట్టించిన ముఖమండపం, నరసింహదాసుగారు కట్టించిన ప్రభుత్సవ మండపం పొడవే 28 అడుగుల 4½ అంగుళాల పొడవు అంటే వెడల్పుగల ఒకటే ముఖమండపాన్ని కొత్తగా కడతారు. ముందున్న ధ్వజస్తంభాన్ని, శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని మారుచేస్తారు.

ప్రదక్షిణ మండపం

కొత్తగా వైన కప్పువుంటే ప్రదక్షిణ మండపాన్ని నిర్మిస్తారు. దానికి పొడవు 88 అడుగుల తొమ్మిది అంగుళాలు, వెడల్పు 85 అడుగులు వుంటుంది. చుట్టూ అళ్వారుల గుళ్లు మండపాలు ఏర్పాటు చేస్తారు.

అమ్మవారి గుడి

అమ్మవారువున్న గుడి ప్రధాన ప్రాకారములోకి తెచ్చి అక్కడ రామనామమందిరం నిర్మిస్తారు. శయన మంది

(పి. వి. జి. తుపాకులు)

పోలీసుల్ని కాల్చి పరారైన దొంగలు

పట్టుకోగలిగినవారికి బహుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 19: పోలీసు బృందంపై కాల్పులజరిపి అరెస్టుగావుంచా పరారీలోవున్న సయ్యద్ విక్ అలీని, అతని సహచరుని పట్టుకున్నవారికి మంచి బహుమతి ఇస్తామని పోలీసు అధికారులు ప్రకటించారు. సయ్యద్ విక్ అలీ 17 వ తేదీరాత్రి తమని వెంటాడిన పోలీసు బృందంపై కాల్పులు జరిపి సహచరునితో కూడా తప్పించుకొని పారిపోయాడు. కొంగరబాలేగాక సయ్యద్ విక్ అలీ ప్రజలను బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సంఘర్షణలో పోలీసు కానిస్టేబుల్ తగలలేదుకాని అనుమానితులలో ఒకడు గాయపడి వుండవచ్చునని భావిస్తున్నారు.

26 మంది మరణం: మరో 28 మందికి ప్రమాదం

బ్రాడ్ఫోర్డ్ (పశ్చిమ జర్మనీ), జులై 19: "నేటి గని ప్రమాదంలో ఇక్కడ 26 మంది మరణించారు. ఇంకా 28 మంది గనిలోనే చిక్కుపడిపోయారు" అని గనుల అధికారవర్గం నేటిరాత్రి తెల్పింది. ఈ మధ్యాహ్నం ఇంకొక గని శిథిలాలు కైటికి తీశారు.

రాష్ట్రాల్లో వేలాది కేంద్ర ఉద్యోగుల ఉద్వాసన

కలకత్తా, బొంబాయి, కటక్ మొదలైన నగరాల్లో బరరఫ్ నోటీసుల జారీ

కలకత్తా, జులై 19: పశ్చిమబెంగాల్‌లో కేంద్రప్రభుత్వానికి చెందిన 11 శాఖల పైచిలుకు ఉద్యోగులకు సస్పెన్షన్ ఉత్తరువులుగానీ, లేదా బరరఫ్ నోటీసులుగానీ జారీ అయినట్లు కేంద్రప్రభుత్వోద్యోగుల సమిష్టి కార్యాచరణమండలి కార్యదర్శి శ్రీ కె. జి. బోస్ నేటిరాత్రి ఇక్కడ వెల్లడించారు.

ఈరోజున గూడా ఈవిధమైన నోటీసులు జారీచేయ బడ్డాయిని ఇంకా ఎంతమంది అలాంటి చర్యకు గురికానున్నదీ తెలియలేదనీ ఆయన అన్నారు. గత రెండురోజుల్లోను అనేకమంది ఉద్యోగులు అరెస్టుకావటం గూడా జరిగిందన్నారు.

సమ్మె నోటీసులు ఉపసంహరించడమనే విషయం గూడా చర్చిస్తున్నారు. బెంగాల్లో కొనసాగుతున్న ఈ విచిత్ర పరిస్థితిని, తుదముట్టించ తలపెడదిగ అభ్యర్థిరూ పార్లమెంటు సభ్యుడు ఆచార్య హీరేన్ముఖర్జీ శ్రీ నెహ్రూకు నేడొక తంతి పంపించారు.

బొంబాయిలో 4 వేల మందికి నోటీసులు

బొంబాయి, జులై 19: ఇటీవలి సమ్మెలో పాల్గొన్న 4 వేలమందికి పైచిలుకు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు నోటీసులు జారీఅయినట్లు, యూనియన కార్యకర్తలకు చాలామందికి సస్పెన్షన్ ఉత్తరువులు అందినట్లు తెలుస్తున్నది. అక్రమమైన ఈ సమ్మెలో చేరినందుకు మిగతావారిపై నేరారోపణలు చేయబడ్డాయి.

ఒరిస్సా ఏ. జి. ఆఫీస్

కటక్, జులై 19: భువనేశ్వర్ బదులు ఒరిస్సా అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలోను, పూరీ, సంబల్పూర్ల బద్దులబ్రాంచి కార్యాలయాలలోను పనిచేస్తున్న 99 మంది తాత్కాలిక ఉద్యోగులకు సమ్మెలో పాల్గొన్నారనే ఆరోపణపై బరరఫ్ నోటీసులు పంపబడినట్లు అధికారికంగా తెలుస్తున్నది.

సమ్మెకు కార్యాలయంలోను ఇంతవరకు 78 మంది శాశ్వతోద్యోగులను ఉద్యోగాలనుంచి తాత్కాలికంగా తొలగించారు. వారిపై క్రమశిక్షణ చర్య తీసుకోటానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

తంతి తపాలాశాఖకు చెందిన 407 మంది ఉద్యోగులను—128 మంది శాశ్వతోద్యోగులు 248 మంది తాత్కాలిక ఉద్యోగులు-ఇదే విధమైన ఆరోపణలపై ఉద్యోగంనుంచి తాత్కాలికంగా తొలగించటం జరిగిందని పోలీసు అధికారులు చెప్పారు.

భువనేశ్వర్ విమానాశ్రయంలో పని చేస్తున్న అయిదుగురు ఉద్యోగులను పౌర విమానశాఖ ఉద్యోగంనుంచి తొలగించింది.

సమ్మె విరమించబడి నేటికి మూడు రోజులైనా గూడా సమ్మె చేసిన ఉద్యోగులను అరెస్టు చేయటం ఒరిస్సాలో ఇంకా కొనసాగుతున్నట్లు నేడక్కడికి అందిన తాజా వార్తలు బట్టి తెలుస్తున్నది.

విడుదల

కలకత్తా, జులై 19: కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమిష్టి కార్యాచరణ మండలి రాష్ట్ర శాఖ సభ్యులైన 30 మంది కార్మిక నాయకులను బిధాన్ జైలు నుంచి నేడు విడుదల చేశారు.

నిజరూపం!

కాంగోలోని బెల్జియం సేనల ఉపసంహరణ ప్రారంభం

ఆఫ్రికా యన్లకు చైనా అస్త్రాలు

వియత్నాం సేనానిచే వాలంటీర్లకు శిక్షణ

కైరో, జులై 19:—1954 లో డిసెంబరు 31 న పద్దతి ఫ్రెంచి వారిపై హోచిమిన్ గోరిల్లా సైన్యాలను నడిపి విజయం సాధించిన జనరల్ గియాప్, అరబ్ ఆఫ్రికన్ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వటానికి ఆఫ్రికన్ జాతీయవాదులు తీసుకున్నట్లు తెలుస్తున్నది.

ఆఫ్రికా జాతీయవాదులకు ధారాళంగా లభిస్తున్న చైనా అస్త్రాలను ఉపయోగించటంలో జనరల్ గియాప్ వాలంటీర్లకు శిక్షణ ఇస్తారని ఇక్కడి అభిజ్ఞ వర్గాలద్వారా తెలియవచ్చింది.

రువాండాకు ఒకదశ అంతరలింపు: శ్రీ బంచ్‌తో ఒప్పందం

ఐక్యరాజ్యసమితి, జులై 20. కాంగోలోని లియోపాల్డ్‌విల్లె ప్రాంతంనుంచి బెల్జియం దళాలు నేటినుంచి క్రమంగా తప్పుకుని శనివారంనాటికి శిశు స్థావరానికి చేరుకుంటాయి.

బెల్జియం రాయబారి నిన్న ఐక్యరాజ్యసమితి సహాయ కార్యదర్శి శ్రీ రాల్ఫ్ బంచ్‌తో ఆ విధంగా ఒప్పందం సదుర్చుకున్నారు. అప్పుడే ఒకదళం రూవాండాకు తరుణేనే ధర్మకర్తృత్వ ప్రాంతానికి వెళ్లిపోయిందని ఆక్కడ రెండు తెగలమధ్య భీకరసంగ్రామం చెలరేగుతోందని సమితి సేనాని జనరల్ కార్లవాన్ హార్న్ విలేకరులకు చెప్పారు. నిన్న బ్రసెల్సునుంచికూడా రెండుదళాలు బయలుదేరి వెళ్ళాయి.

సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్ శనివారంనాడు లియోపాల్డ్‌విల్లెకి వెడుతున్నారు. కాంగో అధ్యక్షుడు కసవబు, ప్రధాని లుమంబా, లియోపాల్డ్‌విల్లెకి నేటి రాత్రి బయలుదేరి వెళ్లారు.

సమితి సైన్యంలో చేరేందుకు గినీ దళాలు రెండు 1200 మందితో బయలుదేరుతాయి. బర్మా, ఇటలీ, కెనడా, దళాలు కూడా త్వరలో వస్తాయి. ఘనా సైన్యాల చేరవేతకు రష్యా ఐదు విమానాలు సిద్ధం చేసింది.

సుమారు 20 మంది అమెరికన్ సైనికులు లియోపాల్డ్‌విల్లెకి చేరినట్లు తెలిసిందని, వారిని వెనక్కి పిలిపించకపోతే తగు నిర్ణయాలు చేసుకోవలసి వుంటుందని రష్యాఅమెరికాకు నిరసన తెలిపింది.

ఈ నిరసన అసలు సమస్యను మరింత గజిబిజిచేస్తోందని, అమెరికా కాంగోకు ఆహార పదార్థాలు పంపటంలో, విమానాలు సిద్ధంగా వుంచటంలో ఎంతో యత్నిస్తూ పనిచేస్తోందని, 20 మంది అమెరికన్ సైనికులు వున్నారంటే అది సమిష్టికృషి ఫలితమేనని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరన్నారు.

భారతీయ కర్నల్‌కు ఆహ్వానం పట్ల సంతృప్తి

కర్నల్ బి. జి. రిత్యేని కాంగోలో సమితి కార్యాలయంలో తిరా సైనిక సలహాదారుగా నియమించారని తొమ్మిదిమంది జనసంఘ వాలంటీర్లను అరెస్టు చేయటం జరిగింది.

జనవాన్ ఘాట్‌లో అస్సాంకు సరుకులు చేరవేసే పాత ఓడలలోకి సరుకుల ఎగుమతుల నాపటానికి ప్రయత్నించిన కారణంగా 18 మంది జనసంఘ వాలంటీర్లను అరెస్టుచేశారు.

నిన్న యిదేరకపు చేష్టలే విమానాశ్రయంలో పదిమంది జనసంఘ సభ్యులు అరెస్టు చేయబడ్డారు.

'అస్సాంభాషాసమస్యను వివిధ వర్గాలు కలసి తేల్చుకోవాలి'

నెహ్రూ సలహా: ఇప్పుడు రాష్ట్రంలో భద్రత ఏర్పడిందని ప్రధాని హామీ

బోర్హాట్, జులై 20: తన అస్సాం పర్యటన బాగా తృప్తికరంగా లేదని ఈ ఉదయం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ అన్నారు. ఎంతో అసంతృప్తి ఆసాఖ్యాలను తాను చూచి ఉండటమే దీనికి కారణమన్నారు.

దౌర్జన్యపద్ధతి ఇప్పుడు సమసిపోయిందనీ, ఇంకా తారకమైన వ్యవహారమంతా ముగిసిందనీ ప్రధాని చెప్పారు.

తమిళు ఇబ్బంది, వాళ్ళు వదిలిపెట్టిపోయినవారికి పునరావాస సౌకర్యాలు చూపించవలసిన ప్రధాన సమస్యను అస్సాం ఇప్పుడు ఎదుర్కొంటున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో మూడురోజుల పాటు పర్యటించిన మీదట, శ్రీ నెహ్రూ మరుగైన శ్రీమతి ఇందిరా గాంధీతో పాటు ఈ ఉదయం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

"అల్లర్లు చెలరేగిన సమయంలో ఇక్కడ్లో నుంచి పారిపోయినవారికి పూర్తి రక్షణ ఇచ్చి వీలైనంత త్వరలో స్థిరపడేటట్లు చేయవలసి ఉంది. వారు తమ గృహాలకు ఎంత త్వరగా తిరిగివస్తే అంతమంచిది. లేని పక్షంలో ఈ సమస్యలు ఇంకా విషమంగా తయారవుతాయి." అని ప్రధాని విశదం చేశారు.

భాషా సమస్యపై ఒక ప్రశ్నకు సమాధానం చెప్పుతూ దానిని గురించి తమ పర్యటనలో సాకల్యంగా మాట్లాడి ఉన్నాననీ, వివిధ వర్గాల ప్రతినిధులు ఒకచోట సమావేశమై ఈ సమస్యను చర్చించి ఒక సమాధానానికి రావాలనీ ఆయన సూచించారు.

భాషా సమస్యను, ఎన్నికలు వరకు వాయిదా వేయవచ్చునా అన్న ప్రశ్నకు సమాధానంగా ఎన్నికలతో దీనికి సంబంధం లేదన్నారు.

మిల్లువస్త్రాల ధరలు తగ్గించే ఆలోచన

నెలాఖరున జరిగే చర్చలలో కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన

న్యూఢిల్లీ, జులై 19: జులై 29 న సమావేశమయ్యే జవుళి పరిశ్రమల సంప్రతింపుల సుండలిని గుడ్డలధరల తగ్గించవలసిందిగా కేంద్రప్రభుత్వం కోరనుందని నేడిక్కడ తెలిసింది.

30 నుండి 80 శాతము పెరిగిన గుడ్డల ధరలను కొంతకాలము ప్రభుత్వం అదుపులో పెట్టింది. గత ఫిబ్రవరిలో జరిగిన సమావేశంలో జవుళి పరిశ్రమల ప్రతినిధులు జవుళిగుడ్డల ధరలు పెరుగకుండ వీలైన చర్యలన్నిటిని తీసుకుంటామని ప్రభుత్వానికి హామీనిచ్చినట్లుచెప్పబడుతున్నది.

కాని ప్రభుత్వానికి ఇంకుకా తీసుకున్న చర్యలవల్ల పూర్తిసంతృప్తి కలుగక లేదు. నూలుధర, సరఫరాల గురించి ప్రభుత్వానికి చేతిమగ్గాలవారివద్దనుంచి విజ్ఞాపనలు వచ్చాయి.

ఈసారి విజ్ఞాపనకు తగినట్లు సడుచు కొనకపోతే జవుళి పరిశ్రమలలో అధిక లాభం లేకుండచేసేందుకు ప్రభుత్వం తీసుకొనవలసిన తీవ్ర చర్యల గురించి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

"ప్రత్తిధర ఎక్కువందువల్ల జవుళి గుడ్డలధరల కొంతెం పెరిగాయి. కాని జవుళిగుడ్డల ధరల పెరుగుదలకు మూలాధ్యత లేదు. రీటైల్ వ్యాపారస్థులే అందుకు బాధ్యత" అని మిల్లు యజమానులు వాదించారు. గత సమావేశంలో మిల్లు యజమానుల ప్రతినిధులు రీటైల్ వ్యాపారులు ధరలు పెంచకుండ ధరలమీద గుడ్డలనైన ముద్రించేందుకు ఒప్పుకున్నారు.

చేతన నిర్ణాయక సంఘం సిఫార్సులు క్రమంగా అమలు జరిపితే ఉత్పత్తిఖర్చు పెరుగుతుందని మిల్లు యజమానులవాదం. వ్యవసాయదారులు ఎక్కువ ప్రత్తి పండించేందుకు ప్రోత్సహకంగా ప్రత్తి ధరల పెంచి విత్తనకాలంకు ముందే ప్రకటించవలసిందిగా జవుళి పరిశ్రమదారులు ప్రత్తి పుత్పత్తిదారుల ప్రతినిధులు, ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కాని గురుదృష్టవశాత్తు, ఈధరల ప్రకటన ఆలస్యమైంది. ఇంకా ఏ మాత్రము ధరలు పెంచినా జవుళిగుడ్డల ధరలు పెరిగి జీవన వ్యయప్రమాణముకూడా పెరుగుతుందని అందోళన కల్గుతున్నది. జాతీయ పరిశ్రమాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన కార్యాచరణ సంఘం సిఫార్సులను, కొలవలసిన పెట్టుబడులను వసూలు చేసే అవకాశాలను గూడా జులై 29 నాటి సమావేశంలో చర్చిస్తారు.

"హానర్సులో పోయి పేరాలు; అంటే టిక్కెట్లు బ్లాక్ మార్కెట్‌లో కొనుక్కోమని అర్థం!"

3 వ ప్రణాళికలో వ్యవసాయ పథకాలు

ఆగస్టు 26 న వివిధరాష్ట్రాల వ్యవసాయమంత్రుల చర్చ

న్యూఢిల్లీ, జులై 18: మూడవ పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలోని ముఖ్య వ్యవసాయ పథకాలను ఆగస్టు 26 నుండి రెండుదినాలు వివిధరాష్ట్రాల వ్యవసాయ శాఖామంత్రుల మహాసభ చర్చిస్తుందని తెలుస్తున్నది. ఈ మహాసభ ఢిల్లీలో జరుగుతుంది.

17 మిలియనుల టన్నుల ధాన్యాల దిగుమతి ఒప్పందం అమెరికాతో కుదిరి నప్పటినుండి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ఇలాంటి మహాసభను ఏర్పాటుచేయడం యిదే ప్రథమం. ఆగస్టు 27 న 'ఆహార వ్యవసాయసంఘం' తరఫున ఏర్పడిన 'జాతీయ సంఘం' ప్రారంభ సమావేశం జరుపుతుంది.

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రుల మహాసభ క్రింద విషయాలను చర్చిస్తుంది.

జిల్లా వ్యవసాయ కార్యక్రమం, (ప్యాకేజి ప్రోగ్రాము) రాబడి, ఖరీఫ్ పంటల ప్రచార అభివృద్ధి; వ్యవసాయదారులకు మంచి వ్యవసాయ పనిముట్లు సరఫరా; విదేశీమారక ద్రవ్య సంపాదన సంబంధంగా ఎరువుల సరఫరా విధానం, విదేశీమారకద్రవ్యాన్ని మిగిల్చే పంటలు; ఒకరాష్ట్రమునుండి మరొక రాష్ట్రానికి రసాయనపు ఎరువుల సప్లయి; నీటివనరుల పథకాలకు 25 శాతం నుండి 50 శాతము సహాయధనాన్ని పెంచే విషయం; కొబ్బరిపంట అభివృద్ధి మొదలైన విషయాలను ఈ సమావేశంలో చర్చిస్తారు.

రోమ్, జులై 20: కాంగోలోని నాటో కల్వినగల ఇటలీ మంత్రివర్గం సభ్యత్వానికి రాజీనామా ఇచ్చింది.

దీనికి ముందు మంత్రివర్గం కాంగోకు సేపు సమావేశమై రాజీనామా ఇచ్చివేయాలని నిర్ణయించింది.

అస్సాంసరుకు బహిష్కరణకు జనసంఘం ఉద్యమం

కలకత్తాలో అరెస్టులు: హెచ్చరికతో వదుదల

కలకత్తా, జులై 19: అస్సాం వస్తువులను బహిష్కరించండి అని నినాదాలు చేసినందుకు గాను ప్రొఫెసర్ హరిపాద భారతి, మరి పన్నెండు గురు జనసంఘ సభ్యులను నేడు పోలీసులు అరెస్టుచేసి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ బి. ఎమ్. బాగ్చి ముందు హాజరు పరిచారు. శ్రీ బాగ్చి హెచ్చరిక చేసి వారిని వొదిలి వేశారు.

నేటి ఉదయం అస్సాంలోని వివిధ ప్రదేశాలకు సరుకులను రవాణాచేసే విమానాలను అపటానికని విమానాశ్రయ రక్షణ పరిధిలో ప్రవేశించారని తొమ్మిదిమంది జనసంఘ వాలంటీర్లను అరెస్టు చేయటం జరిగింది.

ఢిల్లీకి ప్రధానిరాక

న్యూఢిల్లీ, జులై 20: అస్సాంలో పూర్తి భద్రత నెలకొన్నదనీ, నిర్వాసులు సంపూర్ణ రక్షణ లభించగలదన్న విశ్వాసంతో తిరిగి తమ తమ ఇళ్ళకు పోవచ్చునని శ్రీ నెహ్రూ చెప్పారు.

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది
Camel BRAND EUCALYPTUS OIL I.P.
S.d'Rao

కడపటి ప్రదర్శనము

భారత వార్తా చలన చిత్రములు

శుక్రవారమునాడు సాయంత్రము 5 గంటలు, మరియు రాత్రి 10 గంటలకు సీలేరు, కడప, ఆదోని, కర్నూలు, నెల్లూరు, తిరుపతి, రాజమండ్రి, విజయవాడ, తెనాలి, ఏలూరు, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కడప, కర్నూలు, ఆదోని

నానావతి హత్యకేసు :

శిక్షనిలపడంలో గవర్నర్ అధికారం

సుప్రీంకోర్టు విధి నిర్వహణకు అడ్డురాదని శేర్వాయ్ వాదం

న్యూఢిల్లీ, జూలై 19: బొంబాయి హైకోర్టు వారు కమాండర్ నానావతికి విధించిన యావజ్జీవ శిక్షను నిలుపు చేస్తూ బొంబాయి గవర్నర్ యిచ్చిన ఉత్తరువు చెల్లుతుందా అనే అంశం పై వాద ప్రతివాదాలతో సుప్రీం కోర్టు రెండవనాటి విచారణ నేడు ప్రారంభమైంది.

మహారాష్ట్ర అడ్వకేట్ జనరల్ శ్రీ హెచ్. ఎమ్. శీర్వాయి తన వాదాన్ని కొనసాగిస్తూ భారత అధ్యక్షునికీ, రాష్ట్రాల గవర్నర్లకూ రాజ్యాంగం యిచ్చిన క్షమ, శిక్ష తగ్గింపు శిక్ష నిలుపుదల అధికారాలు అతి విస్తృతమైనవి. ఈ అధికార రాజ్యాంగంలోని ఏ ఇతర నిబంధనవల్లా సంకుచితం కాలేదు. ఈ అధికారం అమలు జరపటానికి సంబంధించింది కాని సుప్రీం కోర్టు వారి న్యాయ విధినిర్వహణకు ఏ మాత్రం వ్యతిరేకం కాదు. శిక్షల విషయంలో క్షమ, తగ్గింపు, నిలుపుదల అధికారాలు రాజ్యాంగంలోని 72 వ నిబంధన వల్ల అధ్యక్షునికీ, 161 వ నిబంధన వల్ల గవర్నరుకూ సంక్రమిస్తున్నాయి. ఈ రెండు నిబంధనలూ వివాదరహితంగా నిర్వచింపబడ్డాయి. ఈ అధికారం శాసనం వల్ల సంకుచితం కాదు. ఈ అధికార వినియోగం విషయంలో ఎప్పుడు ఎలా వినియోగించబడాలనేదిఎక్కడానిర్వచింపబడలేదు. ప్రజల శ్రేయస్సుకు యిత్థోధికంగా దోహదం చేస్తుందనే ఉద్దేశ్యంతోనే యీ అధికారం పాలక వర్గానికి యివ్వబడింది. ఇది కూడా ఒక చట్టమే. ఇది న్యాయానికి వ్యతిరేకం కాదు. ఇది రాజ్యాంగంలో ఒకభాగం. అందువల్ల సుప్రీంకోర్టు నిబంధనలకిది వ్యతిరేకం కాజాలదు.

న్యాయమూర్తి సుబ్బారావు: ఉదాహరణకునే నొక విషయం చెప్తాను. సుప్రీంకోర్టులో ఒకశిక్ష విచారణకు వుందనుకోండి. ఆశిక్షను నిలుపుచేయమని వీరితీరుడు సుప్రీంకోర్టులో ఒక అభ్యర్థనను, గవర్నరుకు వేరొక అభ్యర్థననూ సంపాదనుకోండి. సుప్రీంకోర్టు వారు ఆ అభ్యర్థనను త్రోసిపుచ్చగా, గవర్నర్ అభ్యర్థనను అంగీకరించి శిక్ష నిలుపుడనుకోండి. గవర్నర్ ఉత్తరువు మైన దేనంటారా?

శ్రీ హెచ్. ఎం. శీర్వాయి: సుప్రీంకోర్టువారి ఉత్తరువు ఎంత న్యాయమైనదో గవర్నర్ ఉత్తరువు కూడా అంత న్యాయ బద్ధమైనదే.

న్యాయమూర్తి సుబ్బారావు: మీ వాదన సుప్రీంకోర్టు ఒక రంగంలోనూ, గవర్నర్ వేరొక రంగంలోనూ వ్యవహరిస్తారు కాబట్టి యీ రెంటికి వైరుధ్యంలేదు అని. కాని ఆ అధికారాల సైజు ఏదయినా, గవర్నర్ యీఅధికారాన్ని వినియోగించటంవల్ల సుప్రీంకోర్టు అధికారాల నాక్రమిస్తున్నాడు.

అడ్వొకేట్ జనరల్: ఒక పని చేయటానికి ఇద్దరు అధికారులకు సమాన అధికారం ఉన్నట్లయితే అప్పుడు ఏవిధమైన తగాదా గానీ ఉండజేలేదు. రెండవది-ఒక ప్రత్యేక చర్యవల్ల కలిగే ఫలితం ఒకే విధంగా ఉన్నప్పటికీ దాని స్వభావంలో వ్యత్యాసం ఉండవచ్చు. జడ్జి ఒక శిక్ష తగ్గించినప్పుడు, ఆయన న్యాయశాఖకు సంబంధించిన పని చేస్తున్నాడు. కార్య నిర్వహణ ఉద్యోగి, శిక్ష తగ్గించలేరని చెప్పవచ్చునా?

న్యాయమూర్తి సుబ్బారావు: రాజ్యాంగం ప్రకారం సుప్రీంకోర్టు అప్పీలు విచారించి తగు ఉత్తరువులు చేయవచ్చు. నిబంధనల ననుసరించి ఒక శిక్షను నిలిపివేయటంగాని, అమలు జరుగకుండా ఆపి ఉంచటం గాని చేయవచ్చు. మరొక చెప్ప రాజ్యాంగంలోని 161 వ నిబంధన ప్రకారం ఒక శిక్షను నిలిపివేయగల అధికారాలు గవర్నర్‌కు ఉన్నాయి. నేను నూచించే దేమంటే, న్యాయ, కార్య నిర్వహణ శాఖల మధ్య గల అజమాయిషీ విషయంలో పోటీ వచ్చినప్పుడు ఈ రెంటిమధ్య సామరస్యం తీసుకొని రావటం సబబు కాదా? సుప్రీంకోర్టు ముందు అప్పీలు లేకుండా ఉన్న అభియోగాలకు గవర్నర్ అధికారాన్ని పరిమితం చేయటంలో తప్పేమిటి?

అడ్వొకేట్ జనరల్: శిక్ష నిలుపుదలగాని, తగ్గింపుగాని, విచారణముందు అయినప్పటికీ, లేదా విచారణ సమయంలో అయినప్పటికీ, లేక విచారణ తరువాత అయినప్పటికీ ఎప్పుడైనా కార్య నిర్వహణాధికారి (ఎగ్జిక్యూటివ్) ఇవ్వవచ్చు. ప్రస్తుత అభియోగంలోమారి శిక్ష నిలిపివేసి నప్పుడు శాస్త్రీయంగాగాని, మిత్తంగా గాని శిక్ష అమలు జరుపకుండా ఉంటే ప్రజలకు ఇంకా ఎక్కువ క్షేమకరంగా ఉంటుందని ఆ అధికార నిర్వహణ బాధ్యత అప్పగించబడిన అధికారి నిర్ణయించారు.

న్యాయమూర్తి సుబ్బారావు: శిక్ష నిలిపివేయటానికి సుప్రీంకోర్టుకు అధికారం ఉన్నదని మీరు అంగీకరించటం లేదా?

అడ్వొకేట్ జనరల్: "సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ప్రత్యేక నిలుపుదల అనుమతించబడే వరకు నిలుపుదలప్రసక్తి లేదు.

అప్పీలును సుప్రీంకోర్టు విచారించి తీర్పు చెప్పేవరకు గవర్నరుకు శిక్ష నిలిపివుంచే అధికారం ఉన్నదని శ్రీ శీర్వాయ్ వాదించారు సుప్రీంకోర్టు అధికారంతో ఈ అధికారానికిని ప్రతిపత్తి ఏదీలేదన్నారు.

పాకిస్తాన్‌లోకూడా సహకార సేద్యం

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అమలు

రావల్పిండి, జూలై 20: పాకిస్తాన్ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధి పురోగమనానికి సహకార సేద్యం, ప్రవేశపెట్టవలసిందిగా సిఫార్సులు చేశారు. రెండవ ప్రణాళిక ఈ నెలలో ప్రారంభించబడింది.

క్రిందివిధంగాచేస్తే అనుకున్న ఫలితాలు పొందవచ్చని ప్రణాళికలో చేర్కొన్నారు: మొదటో భూమిపై హక్కులను సహకారసేద్య సంస్థలకు యివ్వడం. భూమిధరను వ్యవసాయదారులు చెల్లించిన వెంటనే ఆ భూములను వారికి స్వాధీనం చేస్తామని హామీ నివ్వడం.

పంటలు పండించే పద్ధతులు ఎరువులు మేలురకం విత్తనాలు ఉపయోగించటంలో సహాయానికై వ్యవసాయ నిపుణుల నియమించటం, 100 మంది వ్యవసాయదారులుంటే ప్రతి సహకార గ్రామానికి ఒక మేనేజరును నియమించటాన్నికూడా ఈ రెండవ ప్రణాళిక సూచించింది.

మరికొందరు కేంద్ర ఉద్యోగుల విడుదల

ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 20: ప్రజా అవసర సేవల ఆర్డినెన్సు కెక్కన 4 నుల్లంఘించిన నేరానికి అరెస్టు అయిన కేంద్రప్రభుత్వ ఉద్యోగులందరినీ విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు నిశ్చయించారు.

అరెస్టు అయిన మిగిలినవారి విషయమై నిర్ణయం ఏమీ జరుగలేదు. విడుదలకు అర్హులైన వారి జాబితా తయారు చేసి రెండురోజుల్లో పదిలేస్తారు.

సింహళంపార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ మొదలు

14 పార్టీల తరఫున మొత్తం 393 మంది అభ్యర్థుల పోటీ

కొలంబో, జూలై 20: శ్రీలంక సాధారణ ఎన్నికలలో పోలింగు నేటి ఉదయం ప్రారంభమైంది. కాని వోటింగు చాలా మందకొడిగా వున్నది. బహుశః దట్టంగా మబ్బులు క్రమ్మినందున ఎక్కువ మంది రాలేక పోయి వుంటారని భావిస్తున్నారు.

గత ఎన్నికలలో 8.7 మిలియన్ల వోటర్లలో మొత్తం నూటికి 76 మంది వంతున పాల్గొన్నారు. ఇప్పుడు వీరు ఎన్నుకోబోయేది 95 పార్లమెంటు. ఈసారి పార్టీలు, అభ్యర్థులు కూడా తక్కువే. అందువల్ల బేరాలు స్పష్టంగా తేలిపోగలవని అనుకుంటున్నారు. యునైటెడ్ నేషనల్ పార్టీ 128 స్థానాలకు, శ్రీలంక ఫ్రీడం పార్టీ 98 స్థానాలకు పోటీ చేస్తున్నవి. ఫ్రీడం పార్టీ కి ట్రాట్స్కేట్స్, కమ్యూనిస్టులు, ఫెడరలిస్టులు తోడ్పాటు ఇవ్వటంతో తతిమా 58 స్థానాలకుకూడా ఆపార్టీ పోటీచేస్తున్నట్లే లెక్క. మొత్తం పోటీ చేసే అభ్యర్థులు 393 మంది. 14 రాజకీయ పక్షాలు పాల్గొంటున్నాయి. స్వతంత్రులు 37 మంది.

ఫ్రీడంపార్టీ అధికారంలోకొస్తే మార్క్సిస్టు నియంతృత్వం ఏర్పడుతుందని ప్రధాని డడ్లీ సేనానాయకే ప్రజలకు తుది హెచ్చరిక చేశారు.

"నేను మార్క్సిస్టుని కానని మీ అందరికీ తెలుసు. కీ॥ శే॥ నా భర్తఅనుసరించిన విధానాలనే నేను కొనసాగించి పేద ప్రజలకు వెలుగుచూపిస్తాను"అంటూ శ్రీమతి సిరిమావో బండారునాయకే ప్రచారం చేస్తున్నది.

వాణిజ్యసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, నేడు ఒకపూట సెలవ ప్రకటించాయి.

ఉదయం పదిఅయ్యేసరికి మబ్బులు విడిపోయాయి. పోలింగు కొంచెం చురుకుగా సాగింది. కొలంబోలోను పరిసరాల్లోను, మధ్యాహ్నానికి 100-కి 50 మంది పైగానే వోటు చేసినట్లు అధికారులు చెప్పారు.

యువకుని ఆత్మహత్య

పెద్ద కుటుంబాన్ని పోషించలేక

ఒంగోలు, జూలై 16: కోటయ్య అనే 20 సంవత్సరాల యువకుడు పట్టణం బయట చచ్చి పడివున్నాడు ఆయన జేబులో వున్న చీటీలో, పెద్దకుటుంబాన్ని పోషించగల శక్తి లేక ఆత్మహత్య చేసుకున్నట్లుగా వ్రాసి వుంది. పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి))

దొంగజ్యోతిష్కులు వైద్యులు

ప్రజలకు హెచ్చరిక

ఆంధ్ర పత్రిక ప్రతినిధి

హైదరాబాదు, జూలై 20: జ్యోతిషశాస్త్రజ్ఞులుగానూ, మనస్తత్వ కర్తలుగానూ, వైద్యులుగానూ, ఇంకా అనేక విధాలగానూ, అభినయిస్తూ కొందరు వ్యక్తులు ప్రజలను మోసగిస్తున్న సందర్భాలు పోలీసుల దృష్టికి వచ్చినట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ఒక హెచ్చరిక చేసింది.

ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకొని, ఎవరినీ మోసపోనా అనుమానం కలిగితే వెంటనే పోలీసు అధికారులకు తెలియజేయాలనికూడా విజ్ఞప్తిచేసింది.

కాంగ్రెస్ ఎన్నికల సంఘం వ్యవహారం

పంత్ పిలుపుపై ఢిల్లీకి ముఖ్యమంత్రి ప్రయాణం

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 20: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇవాళ మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ వెళ్ళారు వెళ్ళే ముందర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నూకల నరోత్తమరెడ్డి, కొందరు సహచరులతో సమాలోచనలు జరిపారు. వీరు ఢిల్లీలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవ రెడ్డిని ఇతర నాయకులను కలుసుకుంటారు.

ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శ్రీ పంత్ పిలుపుపై ఢిల్లీ వెళ్ళారు. ప్రదేశ్ కాంగ్రెసు సంఘ వ్యవహారాలు, ఎన్నికల సంఘం వ్యవహారాలు మున్నగు విషయాలుగూర్చి కేంద్ర కాంగ్రెసు నాయకులతో మాట్లాడుతారు.

పోచంపాడు ప్రాజక్టు వెంటనే మంజూరు చేయవలసిన అవసరాన్ని గూడా ప్రణాళికా సంఘంవారితో మాట్లాడుతారు.

క్యూబాసమస్యపరిష్కారానికి లాటిన్ అమెరికా మంత్రుల సభ

అమెరికారాజ్యాలమండలి నిర్ణయం : ఫిర్యాదు ఉపసంహరణకు భద్రతామండలి ఆమోదం

బిక్యరాజ్యసమితి, జూలై 20: క్యూబా అమెరికా వివాదాన్ని అమెరికా రాజ్యాల సంస్థకు నివేదించాలని భద్రతామండలి నిన్న నిశ్చయించింది. ఇందుకు వ్యతిరేకంగా రష్యా ప్రతిపాదించిన సవరణలను 9-2 వోట్ల తేడాతో తిరస్కరించింది.

అసలు తీర్మానాన్ని అర్జెంటీనా-ఈక్వెడార్‌లుప్రతిపాదించాయి. పోలెండు రష్యా, పాల్గొనలేదు. వీటో ప్రయోగం జరగలేదు. అమెరికా ఖండానికి చెందని రాజ్యాలు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోరాదని తీర్మానం కట్టిగా కోరింది.

వాషింగ్టన్, జూలై 18: క్యూబా పరిస్థితి చర్చించడానికి లాటిన్ అమెరికా రాజ్యాల విదేశాంగ మంత్రులు సమావేశం కావాలని 21 రాజ్యాల సభ్యత్వంగల అమెరికన్ రాజ్యాలసంస్థ నేడు తీర్మానించింది.

భద్రతామండలి తీర్మానాన్ని తాము ఆమోదిస్తున్నట్లు క్యూబా విదేశాంగ మంత్రి చెప్పారు. అయితే మళ్ళీ ఈ సమస్యను ముందు ముందు ఎప్పుడయినా ప్రస్తావించే అవకాశమివ్వాలని క్యూబా అభిప్రాయంగా చెప్పారు.

నిన్న భద్రతామండలిలో జరిగిన చర్చ సందర్భంలో గమనార్హమైన విషయం క్యూబా సాగించిన భూసంస్కరణలను కొమింటాంగ్ చైనా ప్రతినిధి బలపరచటం. 1920 లో చైనాలో ఇట్టి సంస్కరణలు తెచ్చినపుడు విదేశాలు కొన్ని ఇలాగే నిరసన తెలిపాయన్నారు.

క్యూబాపట్ల అమెరికా ప్రస్తుత వైఖరికి విదేశీకర్రాలే కారణమన్నట్లుగా శ్రీలంక ప్రతినిధికూడా వాదించారు. సోవియట్ ప్రతినిధి శ్రీ సోబులేవ్ మాట్లాడుతూక్యూబా సమస్యపై శ్రీ కృశ్చేవ్ చేసినఆరోపణలనే తిరిగి అప్పజెప్పారు. క్యూబాలో రష్యా సైనిక వరాలు కోరుతుందన్న వార్తలను తీవ్రంగా ఖండించారు. క్యూబా ఫిర్యాదును భద్రతామండలి విచారించి తీరాలన్నారు. అమెరికన్ రాజ్యాలకూటమి అమెరికా కనుసన్నలలో మెలగేదని విమర్శించారు. క్యూబా- అమెరికాల మధ్య ఉద్రిక్తత హెచ్చే చర్యలు ఏపికూడా ఇతర రాజ్యాలు తీసుకోరాదని సమస్య పరిష్కారానికి అమెరికన్ రాజ్యాలకూటమి సభ్యులు తమ సహకారం ఇవ్వాలని కోరే భాగాలను తొలగించాల్సిందిగా సోవియట్ ప్రతినిధి సవరణ ప్రతిపాదించారు. సమితినుంచి నిదేదిక అందేవరకు ఫిర్యాదు పరిశీలనవాయిదా వేయాలనికూడా సవరణలో సూచించారు. శ్రీ సోబులేవ్ ప్రసంగిస్తూ పశ్చిమ యూరప్‌లో అమెరికన్ సైన్యాలున్నట్లే తూర్పు యూరప్‌లో కూడా రష్యన్ సైన్యాలు ఆయా దేశాలతో స్వేచ్ఛగాజరిగిన వప్పందాల ననుసరించి వుంటున్నవన్నారు.

అమెరికా ప్రతినిధి శ్రీ లాడ్జి మాట్లాడుతూ హంగరీని ప్రస్తావించి క్యూబా పట్ల మొసలి కన్నీరు కార్చే రష్యా హంగరీలో ఏమిచేసిందని ప్రశ్నించారు. సోవియట్ దళాలు ఇంకా పవిత్రం కాలేదని చెప్పారు.

'చైనా రష్యాలకు జపాన్ అంటే భయభక్తులు కల్గేట్లు చూడాలి'

కొత్త ప్రధాని ఇకేడా సంకల్పం

టోకియో, జూలై 19: కమ్యూనిస్టుదేశాలు జపాన్ అంటే 'భయభక్తులు' చూపే విధంగా పరిస్థితిని బాగుపరుచుకోవాలని కొత్త ప్రధాని శ్రీ హియాటో ఇకేడా నేను అన్నారు.

పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ శ్రీ ఇకేడ చైనా, సోవియట్ రష్యాలతో శాంతియుత, స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు పెంచుతామని ఆశిస్తున్నామన్నారు. కమ్యూనిస్టు దేశాలతో ఆర్థిక సాంస్కృతిక సంగాలలో ఇచ్చిపుచ్చుకోవటాలు పెట్టుకోవటానికే నేడు ప్రయత్నిస్తాను. తటస్థ విధానం అవలంబించను. పాశ్చాత్య దేశాలతో సహకారం నెరపుట నా విధానం. దేశంలో మళ్ళీ పార్లమెంటరీ విధానం నెలకొల్పేటట్లు చేసి, విదేశాలలో జపాన్ ప్రతిష్ఠను పెంచటానికి ప్రయత్నిస్తాను. ప్రతికూల పక్షస్తులను తరచు భోజనాలకు పిలిచి సంగతి సందర్భాలు వారితో చర్చిస్తూ వుంటాను. అని శ్రీ ఇకేడ తమ ప్రభుత్వం అనుసరించబోయే విధానాన్ని వివరించారు

కేంద్ర ఉద్యోగుల సమ్మె

ఆచార్య భావే విమర్శ

ఉజ్జయిని, జూలై 19: దేశంయొక్క ఆర్థిక పరిస్థితిదృష్ట్యా, కేంద్రప్రభుత్వోద్యోగుల ప్రస్తుత వేతనాలు 'బాటా బాటిగా సరిపోతాయని' సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబా భావే ఘాటియాబద్ద ఒక సమావేశంలో మాట్లాడుతూ వ్యక్తంచేశారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఇటీవల జరిగిన సమ్మెను విమర్శిస్తూ అలాంటి సమ్మె ప్రజల సంకుచిత భావాన్ని సూచిస్తుందన్నారు.

దేశంయొక్క ఆర్థిక పరిస్థితి 'సరిగా లేదనీ' చైనీయుల ప్రమాదము, అస్సాం అల్లర్లదృష్ట్యా కేంద్ర ఉద్యోగుల సమ్మెనుగురించి అందరూ పరిశీలించి ఉండవలసిందనీ ఆయన అన్నారు.

ఆయుధ విసర్జన అణ్వస్త్ర నిషేధం

భారతదేశ వైఖరికి సోవియట్ ప్రశంస

జనీవా, జూలై 20: ఆయుధ విసర్జన అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధం విషయంలో భారత ప్రభుత్వం వహించిన వైఖరిని సోవియట్ రష్యాకు చెందిన శ్రీ సెమ్యాన్ జరాప్కిన్ చాలా ప్రశంసించారు.

పాటవపరీక్షల నిషేధం గురించి జరుగుతున్న అంతర్జాతీయ చర్చలలో రష్యా ప్రతినిధిగా పాల్గొంటున్న శ్రీ జరాప్కిన్ నిన్న నిక్కడ ఒక వేసవి పాఠశాలలో ఉపన్యసిస్తూ ఇట్లా అన్నారు. ఈ రెండు విషయాలలోనూ భారతి దేశంగ "తప్పించుకు తిరిగే వైఖరి" అవలంబించటం లేదు. ఆయుధ విసర్జన నిజ[illegible] స్తవంగా జరగాలనే వాదాన్ని శేడీస వారిలో భారతదేశం ఒకటి [illegible]గా పాటవపరీక్షల నిలుపుదల విషయంలో ప్రపంచం అంతటికి ఒక కట్టుబాటు వుండాలనే వాదాన్ని ఆదేశం గట్టిగా బలపరుస్తోంది. ఈ విషయాలలో భారతదేశం అత్యంత ప్రశంసనీయమైన వైఖరిని అలంబించిందనటానికి ఎవ్వరూ సందేహించరు.

బ్రిటిష్ స్థావరాలను వాడుకో నిస్తాం

లండన్, జూలై 19: బ్రిటిష్ స్థావరాలనుంచి అమెరికన్ విమానదళం తమ కార్యకలాపాలు కొనసాగించుకోనివ్వటంగురించి వాషింగ్టన్‌లో జరిగే చర్చలు తృప్తికరంగా వున్నవని ప్రధాని శ్రీ మాక్మిలన్ నేడు కామన్సులో ప్రకటించారు. త్వరలో అధికారులు తమ తమ ప్రభుత్వాలకు తగు సిఫార్సులు చేస్తారని తెలివారు.

బ్రిటిష్ స్థావరాలను అమెరికన్ సైన్యాను వాడుకో నివ్వటమే బ్రిటన్ విధానమని చెప్పారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్

మద్రాసు, జూలై 18: 1960 జూన్ 30 తో అంతమైన అర్ధసంవత్సరంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు లిమిటెడ్ (న్యూఢిల్లీ) డిపాజిట్లు రు. 145 కోట్లు దాటి నిర్వహణ చాలా సంతృప్తికరముగా వుంది. 1959 డిసెంబరు ఆఖరుకు డిపాజిట్ల మొత్తము రు. 141 కోట్లు. ఆడిట్ కులోబడిన నికరలాభము రు. 45 లక్షల 87 వేలు తేలింది. వాటాకు ఒక రూపాయి చొప్పున వర్తమాన సంవత్సరానికి తాత్కాలిక డివిడెండు చెల్లించాలని డైరెక్టర్లు నిశ్చయించి ఇందుకు రు. 12 లక్షల 50 వేలు ప్రత్యేకించారు.

అన్ని రకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహిస్తున్న ఈ బ్యాంకుకు ఇండియా, బర్మా, పాకిస్తాన్‌లలో 400 ఆఫీసులు వున్నాయి.

రోజా పుష్ప తైలము

జలదోషం, గర్వవాతం, మలబద్ధకం, పొంగింపు కక్కుగా విరోచనము తీరక క్షీణి కలిగించును. 15 రు॥ డప్పి రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా కార్యాలయము, కాలందరు ఉచితం.

పి. శి. వీ. అందు కో, ఆయుర్వేద సమాజం, కొరిదేపి, గుంటూరు జిల్లా.

డాక్టర్ డిగ్రీ పొందండి;

ఇంటిలో ఆరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజ ద్వారా మీరు డిగ్రీలూ పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College, (AM) Jullunder City.

బహిరంగ ప్రకటన

సౌత్ ఇండియా ఆటోమోటీవ్ కార్పొరేషన్, 24. వైట్స్ రోడ్, మద్రాసు-14 నందు 30-7-60 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు, క్రొత్త జర్మన్ 50 హా. ప. హోనోమాగ్ క్రాలర్, ట్రాక్టర్-మా స్టార్టర్, ఎలెక్ట్రికల్ ఎక్విప్‌మెంట్లతో పూర్తిగా నున్నదియు, సాగళ్ళు, పాపటములు దగైరా ట్రాక్టర్ పరికరములతోను-ముగ్రేస్ మద్రాసు వారిచే విక్రయింపబడును.

మీరు ఆ 9* మందిలో ఒక్కరా

—ఆమెవలె?

*అతిందారక దంతవైద్య సంఘమువేత జరుపబడిన పరిశోధన 10 మంది జనంలో 9 మంది పసుచిగుళ్ళ వ్యాధులవల్ల బాధపడుతున్నారు...దానిని బాగుపరచవచ్చు!

ఏరుగకపోవుట కొన్ని సమయాలందు బ్రహ్మసందే. కాని పసుచిగుళ్ళ బాధల సందర్భంలో మాత్రంకాదు. వాటివల్ల పళ్ళ పోవుట, కడుపు బాధలు, ఆరోగ్యం సంభవించవచ్చును.

అందువలనే మీ పళ్లను శుభ్రపరచుకొనుట మాత్రమే కాదు, మీ పసుచిగుళ్లను కాపాడుకోవలెనుకదా!

గిల్స్ ఎస్. ఆర్. టూత్ పేస్టు మీ పళ్లను మెరిసే తెల్లగా మందుసట్లు శుభ్రపరచుచూ మీ పసుచిగుళ్లను గట్టిగాను ఆరోగ్యముగానువుంచుతుంది. గిల్స్ ఎస్.ఆర్. లోనే సోడియమ్ రిసినోలియేట్ వున్నది. ఇది పసుచిగుళ్ల బాధలను పోగొట్టుటకు, వాటిని నిరోధించుటకు, దంతవైద్యులువారే కొనదగదార్థము. అది నోట్లోవుండే క్రిముల హానికరమైన దర్యనుకొంగింది. పసుచిగుళ్లను గట్టిగావుంచి నెత్తురుకారకుండా నిరోధించుతుంది.

ఎస్. ఆర్. లోగల ప్రత్యేకతయే మీకు విదర్శనం! సోడియమ్ రిసినోలియేట్ మీ పళ్లను పసుచిగుళ్లను గుణవంతంగా కాపాడుచున్నదని మీకు తెలుపుచున్నది.

లండన్ యందలి డి. అండ్ రబ్లియు గిల్స్ లిమిటెడ్ తరపున భారతదేశంలో తయారుచేయబడినది. GSR.6-X32 TL

ఆరోగ్యంకోసం, శరీర పరిశుభ్రతకోసం

నహాన్

అంటునిరోధక సబ్బుతో రోజూ స్నానం చేయండి

టాటా ఉత్పత్తి

గంటల పంచాంగం

శార్వరినామ సం॥ ఆషాఢ బ॥ త్రయోదశి 1960 సం॥ జూలై 21 గురువారం

గురు: క్రమోదక్ష రా. 7.14 మృగశిర ప 10.20వర్జ్యం రా. 7.40ల 9.26లకు. బ॥ చతుర్దశి జూలై 22 శుక్రవారం శుభ చతుర్థశి రా. 9.16 అర్ధరా॥12.57 వర్జ్యం రా. 2.15 ల 4.1 లకు.

ఆంధ్రపత్రిక

ఒడుదేయవి యొవరించిన
నవశత యుక్తియను తన యనంబున కగు దా
పొదులను నది నీయబుని
కథయణము నరవదత్మపక్షముల కెల్లన్
(మహాభారతము)

శార్వరినామ సం॥ ఆషాఢ బ॥ త్రయోదశి
గురువారం

పోచంపాడు

తెలంగాణా ప్రజలు తమ భావిభాగ్యోదయానికై దేనికై ఆశలు పెట్టుకొని ఉన్నారో అది అల్లంత దూరాన దృగ్గోచరమై అనుకోకుండా అదృశ్యమైపోయే ప్రమాదం కన్పిస్తోంది; అనేక దశాబ్దాలుగా కన్న కలలు కల్లలై పోయే విషాదపరిస్థితి ఏర్పడుతోంది. తబ్బుడాలదనే సెపంతో పోచంపాడు ప్రాజెక్టును మూడవ ప్రణాళికలో పైతం చేర్చకుండా త్రోసివేయాలని చూస్తున్నారు. కేంద్రం ధోరణి గమనిస్తే తెలంగాణా ప్రజలదారిద్ర్య నిర్మూలనకు ఆ ప్రాజెక్టు ఎంత అవసరమో అధికారులోత్పత్తికి అది ఎంతగా తోడ్పడగలదో అంతుపట్టినట్లు లేదు.

గోదావరిపై తెలంగాణా ప్రాంతంలో ఒక రిజర్వాయర్ నిర్మించి, అక్కడి ప్రజల దైన్యావస్థ నివారించాలన్న ఊహ నేటిదికాదు. నూరు సంవత్సరాల క్రితం సర్కార్ జిల్లాలో కృష్ణా గోదావరి నదులపై ఆనకట్టలుకట్టి,ఆంధ్రజాతికి మహోపకారం చేసిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ తెలంగాణా ప్రాంతంలో గోదావరిపై ప్రాజెక్టు ఆవశ్యకతను గుర్తించారు. గోదావరి నీళ్ళు "బంగారం కన్నా" విలువైనవని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పెనుకటి హైదరాబాదు రాష్ట్రంలో చిన్నా పెద్దా అనేక నీటివనర్లు నిర్మించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడిన నవాబ్ అలీనవాజ్ జంగ్ 1944 నుంచి 1946 వరకూ గోదావరిపై ప్రాజెక్టు నిర్మాణావకాశాలను స్థూలంగా పర్యావుచేశారు. తరువాత అప్పటి హైదరాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జాఫరాలీ సవివరంగా దర్యాప్తు జరపి అంచనాలు కూడా తయారుచేశారు. పోలీస్ చర్య అనంతరం ఇంకా కొంతదర్యాప్తు సాగించి చివరకు పోచంపాడు వద్ద ప్రాజెక్టు కట్టాలని తేల్చారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన విమ్మట స్పెషల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యర్ అధ్వర్యాన 1½ సంవత్సరాలు దర్యాప్తు సాగించి రెండవ ప్రణాళికలోనే దీని నిర్మాణం ప్రారంభం కావాలని నిర్ధారణ చేశారు. ఈవిధంగా ఈ ప్రాజెక్టు పెనకటంద నలవత్సరాల చరిత్ర ఉన్నది.

రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి [illegible] సంఘానికి పంపిన [illegible] లో పోచంపాడు ప్రాజెక్టు రెండవ ప్రణాళికలో కట్టకపోతే, తెలంగాణా అభివృద్ధి [illegible] గోదావరి అన్యాయా అస్కారంలేదు" అని స్పష్టంచేసింది. ప్రాజెక్టు ఆవశ్యకతను సహేతుకంగా వివరించింది.

ఆదిలో దర్యాప్తు చేసి, తయారు చేసిన అంచనాల ప్రకారమైతే, దక్షిణభారతంలో పోచంపాడుకన్నా మించిన ప్రాజెక్టు మరొకటి లేదు. రు.117 కోట్ల 35 లక్షల ఖర్చుతో 20 లక్షల ఎకరాలకు సాగుకువీలుగా అంచనాలు తయారుచేశారు. అయితే ఒకవైపు బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ కట్టకుంటూ, ఇంతో అంత పెద్ద ప్రాజెక్టు ఇచ్చులేక డబ్బు లేదనటారనే సందేహాలతో రాష్ట్ర ప్రభుత్వం తమంతతామే పోచంపాడును రు. 15 కోట్ల 25లక్షలు మాత్రం ఖర్చయ్యే మధ్యరకం ప్రాజెక్టుగా కుదించారు. మూడు సంవత్సరాలలో నిర్మాణం పూర్తి అయి 3 లక్షల 60 వేల ఎకరాలను సాగులోకి తెచ్చి ఏటా 5 కోట్ల విలువగల 160 వేల టన్నుల ఆహారధాన్యాలు పండేందుకు వీలుగా ప్లాను తయారుచేసి పంపారు.

కేంద్రప్రభుత్వ ఆర్థిక ఇబ్బందులను గమనించి, ఇంత చిన్న పథకాన్ని పంపినప్పటికీ, రెండవ ప్రణాళికలో చేర్చవలసిన దానిని మూడవ ప్రణాళికలో కూడా స్థానం లేకుండా చేయడం అర్థంలేని పని. ఒకవైపు ఆహార స్వయంపోషకత్వం సాధించాలని చెబుతూ, మరోవైపు ఉన్న ప్రాజెక్టులు పూర్తిఅయితేచాలు నన్న అభిప్రాయం ఎంత పనలేనిదీ కేంద్రఉపమంత్రి శ్రీ హాథీ వ్యాఖ్యానాన్ని బట్టి తెలుసుకోవచ్చు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన 650 కోట్ల లోనూ, 450 కోట్లు ఇప్పటి ప్రాజెక్టులకే సరిపోతుందని అంటూ మిగతాడబ్బుతో పంజాబులో 60 కోట్లతో బియాస్ ప్రాజెక్టు, యు. పి. బీహార్ లకు సంబంధించిన గండకీ ప్రాజెక్టు మరో 20 కోట్లతో కట్టాల్సి వుందని అన్నారు.

పంజాబ్ యు. పి. లో ఇదివరకే వ్యవసాయరీత్యా బాగా వృద్ధి అయిన రాష్ట్రాలు. మొత్తం భూమిలో నూటికి 32వంతులు పంజాబ్ లోనూ, నూటికి 25 వంతులు యు. పి. లోనూ నీటి వనర్లక్రింద సాగవుతుంది. మరి తెలంగాణాలోనో, ఇట్లా సాగయ్యే భూమి నూటికి 10 వంతుల కన్నా ఎక్కువ లేదు. వర్షాధారంతోనూ, చెరువులక్రింద, బావుల క్రింద సాగయ్యే భూమి నూటికి 4 వంతులు మాత్రమే. అటువంటప్పుడు కొత్త ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాల్సింది పంజాబ్ లోనా, లేక తెలంగాణాలోనా? వేరే చెప్పనక్కరలేదు.

పోతే ప్రణాళిక సంఘం ఆంధ్రలో ఇరిగేషన్‌కు రు 110 కోట్లు కేటాయించిందని, ఇందులో 90 కోట్లు ఇప్పటి ప్రాజెక్టులకే అవుతుందని శ్రీ హాథీ అంటున్నారు. ఇది మునాయిదా ప్రణాళికే గాబట్టి, యీ కేటాయింపు ఎక్కువ చేయవచ్చు; లేదా ఇతర ప్రాజెక్టులపై ఖర్చు తగ్గించి తెలంగాణకు ప్రాణాధారమైన పోచంపాడుకు స్థానమివ్వవచ్చు. ఇదేదో పెద్ద అవరోధంగా చెప్పనక్కరలేదు.

ఇంతకు పోచంపాడు ప్రాజెక్టును కేంద్రం ప్రణాళికలో చేర్చదలచకపోవడానికి అసలుకారణం డబ్బుకొఱత గాదని, ఇది పరదాకా బాంబాయి, ఇప్పుడు మైసూరు అడ్డు తగులుతుండడమే నని అనుమానించడానికి అవకాశం కలిగిస్తోంది. గోదావరి [illegible] జిల్లాలో ఆంధ్రకు కేటాయించిన 254 యూనిట్లలోనూ పోచంపాడు ప్రాజెక్టుకి 60 యూనిట్లు మాత్రమే వినియోగమవుతుంది గాబట్టి బాంబాయి అభ్యంతరానికి అర్థంలేదు. ఇక ఏ సంబంధంలేని మైసూర్ ఆక్షేపణ ఎందుకో అనూహ్యం.

ఏమైనా ఆందోళన లేనదీయనిదే ఆంధ్రులకు ఏ కోర్కె సిద్ధించదు అన్నది స్థిరమైపోయింది; ఇందుకు నాగార్జునసాగరమే ప్రబల నిదర్శనం. పోచంపాడు విషయంలో కూడా కేంద్రానికి అట్టి తలంపు ఉన్నట్లయితే ముప్పుకోటి ప్రజలు ఏకమై బ్రహ్మాండమైన ఉద్యమం నడపవలసిన అవసరం ఏమాత్రం వెనుదీయరు.

ఎవరికీ సంతృప్తి కలిగించని భూ సంస్కరణల బిల్లులు

'వానాకాలపు చదువు'లా జరిగిన చర్చ

శాసనసభల వర్షఋతుసమావేశ కార్యక్రమం సమీక్ష

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జూలై 19: గతనెల ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ శాసనసభ, పరిమితుల వర్షాకాలపు సమావేశాలు మొన్న ఆదివారంతో అంతమయ్యాయి. మూడువారాల పాటు జరిగిన ఈ సమావేశాలలో ముఖ్యంగా పేర్కొనదగినది 'భూమి కమతాల గరిష్ఠ పరిమితి చట్టం.' దశాబ్దాలుగా వివాదగ్రస్తంగా వున్న యీ సమస్యకు ఈనాటికి ఒక పరిష్కారం లభించిందని పరిశీలకుల భావం.

'వానాకాలపు చదువు' అనేది సామెత తెలుగునాట ప్రముఖ వ్యాప్తిలో వున్నదనే విషయం అందరికీ తెలిసింది. దాని అర్థం పామరులకు సైతం కరతలామలకమే. ఉభయ శాసనసభల వర్షాకాలపు సమావేశాలలో నిర్వహించబడిన కార్యక్రమం, జరిగిన చర్చలు, మంత్రి బృందపుల విధానప్రకటనలు, విన్నవారికి పైసామెత చక్కగా గుర్తుకొస్తుంది. ప్రధానంగా భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లు సందర్భంగా ఈ సామెత అక్షరాలా అన్వయిస్తుంది.

ఎవరికీ చెందని బిడ్డ కిక్కిక్కి ఏడ్చినట్లు ఈ బిల్లు ఉభయ సభలలో ఆమోదించబడినప్పటికీ, ఏ వర్గానికీ సంతృప్తి కలిగిందలేదనేది చర్చలో స్పష్టంగా తేలిపోయింది. ఈ బిల్లు అమలు జరిపిన ఫలితంగా, భీదలకు పంచడానికి అదనపు భూమి ఏమీలభించిందని, అసలు ఆ మాటకొస్తే గరిష్ఠ పరిమితి సమస్యకు భూమి పంపకం సమస్యకు సంబంధమేలేదని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఉద్ఘాటించారు. [illegible] పోరుతున్నారు. [illegible] దని చాలామంది ప్రశ్నించారు. ఏ ప్రయోజనం లేని ఈ చట్టం అనవసరంగా ఆశేష రైతాంగాన్ని భయభ్రాంతులను చేయడం, భవిష్యత్తు పట్టవారిలో ఆందోళన కలిగించటం మినహా మరేమీ సాధించలేక పోయిందని స్వతంత్రపార్టీ సభ్యులు వాదించారు. చిరకాలం క్రమించి అనేక వ్యయప్రయాసల కోర్చి ప్రజలకు తిండి పుట్టత్తి చేసే రైతుల కష్ట నిష్ఠూరాలు, ఉత్పత్తి ఖర్చులు గమనంలోకి తీసుకోవాలని కాంగ్రెసు సభ్యులు కోరారు. కాని కాంగ్రెసు పార్టీలో అతివాదులనే వారు, ముఖ్యంగా హరిజన సభ్యులు, మాజీ సోషలిస్టులు కొందరు ఈ బిల్లు వ్యవసాయ కూలీలకు ఏమాత్రం లాభదాయకం గాదని విమర్శించారు. ఇక ఉభయసభలలో కూడా కమ్యూనిస్టులు మాత్రం ఈ బిల్లుపై దుమ్మెత్తి పోశారు. "పెద్ద భూస్వాముల చెప్పుచేతల్లోవున్న కాంగ్రెసుపార్టీ ఇంతకు మించి ఆశించలేదు" అని వ్యాఖ్యానించారు. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఈ బిల్లు ఆమోదించబడినప్పటికీ, ఏ వర్గానికీ సంతృప్తి కలిగిందలేదనేది చర్చలో స్పష్టంగా తేలిపోయింది. ఈ బిల్లు అమలు జరిపిన ఫలితంగా, భీదలకు పంచడానికి అదనపు భూమి ఏమీలభించిందని, అసలు ఆ మాటకొస్తే గరిష్ఠ పరిమితి సమస్యకు భూమి పంపకం సమస్యకు సంబంధమేలేదని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఉద్ఘాటించ

ఉద్యోగులపై కక్ష సాధించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు

కొద్ది మంది కోసం ప్రజాసంక్షేమాన్ని బలిపెట్టే వీల్లేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 19: సమ్మె చేసిన ఉద్యోగులపై కక్ష సాధించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని హోంశాఖామంత్రి శ్రీ పండిత గోవిందవల్లభ పంత్ నేడు స్పష్టంచేశారు. ఏ పక్షపాతమూ లేకుండా కర్తవ్యం లేదనీ, అందరికీ న్యాయం కలిగించాలన్న తాము కోరుతున్నామనీ ఆయన విశదంచేశారు.

ఈ ఉద్యోగులకు చేయగలిగినదంతా చేయాలనే ప్రభుత్వం సంకల్పిస్తున్నదంటూ అయితే జీతంలోని 40 కోట్ల ప్రజల సంక్షేమాన్ని నిరంతరం మన్నన్నలో పెట్టుకోవలసిన ఉన్నదని ఢిల్లీ హోమ్ శాఖ ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో పండిత పంత్ తెలియజేశారు. ఈ 40 కోట్ల మందికి తిండి, వస్త్రము, జీవనోపాధి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదనీ, ఒకరిని ఒక విధంగానూ మరొకరిని ఇంకొక విధంగానూ చూచే వీల్లేదనీ చేశారుగాక మంత్రి మన్నన్నట్టు చేశారు.

"ఆకలితో మాడుతూ, కొంపా గోడూ, జీవనోపాధి ఏదీలేకుండాఉన్న వారు చాలామంది ఉన్నారు. ప్రజలు, ప్రభుత్వము కూడా వారి సంక్షేమం కోసం కృషి చేయాలి.

సమ్మె చేయవలసినదిగా ఉద్యోగులను ప్రోత్సహించినవారు న్యాయాన్ని కాదని పట్టిగాని, ప్రస్తుతం దేశంయొక్క పరిస్థితి ఏమిటో గమనించి గానీ ఉన్నట్లయితే వారి సమ్మెకు పాల్పడితుంటే వారుకారు. ఈ సమ్మె దేశానికి ద్రోహం తలపెట్టటమే. దాని వల్ల ఎంతో చెడు గూడా ఉంది.

ప్రస్తుత సమయంలో సమస్త రంగాలలోనూ మనమంతా సమైక్యంగాను, సుసంఘటితంగాను ఉండటం ఎంతో అవసరము.

ప్రత్యేక రాష్ట్రమనీ, భాష అనీ ఏర్పడిన చిన్న చిన్న విషయాలను గురించి మనకు కలతయుక్తులను వ్యర్థం చేయటంతగదు. ప్రభుత్వాన్ని దేశాన్ని బలపరచటానికి అందరు సమైక్యంగా కృషి చేయాలి." అని పండిత్ పంత్ హెచ్చరించారు.

దేశం యొక్క శాంతి భద్రతలను దీక్షాపర పరచటానికి జరిగిన గలభా యాత్రలూ సమసిపోయి దేశంలో మళ్ళీ శాంతి నెలకొన్నదనీ దుర్మార్గులనికి తిగాలనుకున్న వారు తమ కుట్రలను ఫలితాన్ని గ్రహిస్తారని ఆయన చెప్పారు. వారి పరాభవం ఘోరమైందన్నారు.

1947 నాటి ఉత్సాహం

పండిత్ పంత్ తమ ప్రసంగంలో ఇంకా ఈ విధంగా చెప్పుకొన్నారు. ప్రభుత్వోద్యోగులలో చాలా మంది ముఖ్యంగా ఢిల్లీలో పనిచేస్తున్న వారు భక్తి శ్రద్ధలతో అడకువగా తమ విధులను నిర్వర్తించారు. వారు వారితో నిలబడిన వేలాది స్వచ్ఛంద సేవకులు గూడా 1947 నాటి ఉత్సాహాన్ని ఆ పేరాన్ని ప్రదర్శించారు. అదే నిస్వార్థ భావము ఉద్రేకము దేశంలో బలంగా ప్రవహించాయి. ప్రభుత్వాన్ని బలిపరచటానికి సమస్త రంగాలనుంచి, వివిధ రాజకీయ పార్టీ అనుంచి ప్రజలు ముందుకు వచ్చారు.

విదేశాలకు ఇదొక గుణపాఠము

"విదేశాలకు ఇదొక గుణపాఠం కావాలి. ఎందుకల్లనంటే దేశంలో ప్రతిష్టంభన కల్పించినప్పుడల్లా దానిని ఎదుర్కొనటానికి సమసమాజము సమైక్యంగా నిలబడి సమస్త శక్తులనూ త్యాగం చేస్తాయి!"

ఇటీవలి కేంద్ర ప్రభుత్వోద్యోగుల వ్యాజ్యాలు, కార్యక్రమాలు ప్రస్తావించి, ఈ సమ్మె విషయంలో వారి వైఖరి చూస్తే, ఏపక్షం వైపువారి పాలుభారి వ్యక్తం చేయబడ్డది గోచరిస్తుందనిఆయన అన్నారు. "భారత దేశం యొక్క క్షేమాన్ని ప్రజల సంక్షేమాన్ని వారు బలపరచారు. భారత దేశంలో బాధాపూర్ణ ప్రతిపత్తిగా, ప్రభుత్వవర్గాలు సమర్థించి ప్రశంసించింది.

"ఈ సమ్మెను నిర్వహించినవారికి వైనాలో విభిన్నమైన సంబంధంగానీఉన్నదని నేను అనుకోను. వారి హృదయాల్లో ఏమి ఉన్నదీ నాకు తెలియదు. ఒక వేళ నాకు తెలిసినప్పటికీ, దానిని గురించి చెప్పటం వారు ఇష్టంలేదు.

"ప్రభుత్వంయొక్క బలహీనతను గురించి, ఒక వేళ అది కొంగిపోయిం దేమోనన్న భయాన్నిగురించి కొంత చర్చ జరిగింది. ప్రభుత్వం, ప్రజలపక్షం చేత తన బలాన్ని గ్రహిస్తున్నది. ఎప్పుడైనా అది బలహీనం కావటం సంభవిస్తే అప్పుడప్పుడు ప్రజలు తడబడటమే దానికి కారణము. వారు గనుక దృఢంగా నమ్మకంగా నిలుపుతే ప్రభుత్వం లొంగిపోయే పరిస్థితి ఎన్నటికీ తలెత్తదు.

"సామ్యవాదేతరులు ప్రతి వ్యక్తినీ సమూహాన పరభాలన్న ఉద్దేశ్యంతోనే వివిధ విషయాలనుగురించి ప్రభుత్వం అంతగా చర్చించటం జరిగింది. అయితే ఒక హద్దునుమించి వైకిపోలేకపోయింది. ప్రభుత్వోద్యోగులకోసం మిగతా పౌరులు సంక్షేమాన్ని బలిఇవ్వటంగానీ, వేళ కాయిదా చేయటంగానీ ప్రభుత్వం చేయలేకపోయింది. అది సహజం. ఉద్యోగులకోసం చేయగలిగినదంతా చేయాలనే ప్రభుత్వం సంకల్పిస్తున్నది. ప్రభుత్వోద్యోగి 40 కోట్ల జీతంలో ఒకభాగం మాత్రము. మిగతావారంతా మనకు కుడిపోతుంటే అతడు ఒక్కడు మందుకు ఏవిధంగా పోగలడు? అని పండిత పంత్ ప్రశ్నించారు.

రాజీప్రయత్నాలు: ప్రధాని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూలై 19: కేంద్ర మంత్రివర్గంలో రాజీచేసుకునే నిమిత్తం శ్రీ మొరార్జీ గాంధీకి భారత ప్రభుత్వం ప్రతిపాదనలు చేయలేదనీ, అధికారం ఇవ్వలేదనీ ప్రధాని శ్రీ నెహ్రూ కాంగ్రెసుపార్టీ సమావేశంలో స్పష్టం చేశారు. శ్రీ మొరార్జీ గాంధీయే ఈ విషయం స్పష్టపరచినట్లుగూడా తెలిసింది.

శ్రీ మొరార్జీ గాంధీ రాజీనామా, ఉద్యోగులపై కక్ష సాధింపు గురించి మీడియా రకరకాలుగా ఇస్తున్న వూహాగానాలు బయలుదేరు తున్నందున విచారించగా ఈవిషయం తెలిసింది. పైగా సమ్మె నెత్తుగొట్టిన వారిని బర్తరఫ్ చేసి అక్కడ కక్ష సాధింపుకాదని కూడా భావిస్తున్నట్లు తెలిసింది.

ఇంతేకాక స్వాతంత్ర్యం వచ్చాక ప్రభుత్వం ఈనాటికి ఒక విషయం తెలుసుకుంది. అది ఏదయినా నిర్ణయంచేసి, దాన్ని అమలుపరచితే ప్రజలు మెచ్చి పొగడని, గట్టిగా నిలబడితే గెలుపు తప్పదనీ. ఇక ప్రభుత్వం మూడుపనులు చేయదలచుకుంది!

ఒకటి: మళ్ళీ సమ్మె జరగనివ్వదు. ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయడాన్ని నిషేధిస్తుంది.

రెండు: కీలకమైన సంఘాలలో ఇయ్యటి వారిని తప్పించాలి. ముఖ్యంగా విద్యాశాఖలు యిన ఉద్యోగులు, ఉదా! న్యాయపు ఉద్యోగులు, ప్రభుత్వోద్యోగుల, విషయాలలో అనేక ఇలాంటి బయటివారి ప్రమేయం అవసరం. పైగా బ్రిటన్‌లో విద్యార్థి సంఘాల శక్తిని సంప్రదింపుల సంఘాలు ఏర్పాటు చేయాలి.

మూడు! ప్రజాస్వామ్య పద్ధతులపై ఉద్యోగులు తమ సంఘాలు ఏర్పరచుకుని, పని చేయటానికి వీలుగా అల్లర్లు రెచ్చగొట్టే వారిని ఏరివేయటం.

ఈ సమ్మెతో ప్రజాస్వామ్యపు శాయకత్వానికి చాలా గట్టి దెబ్బ తగిలిందని, ప్రజలకు వారిబలం ఏపాటిదో తెలిసిపోయిందనీ, కొందరి అభిప్రాయం.

అయితే సమ్మె జయప్రదమైనట్లయితే ఏమి జరిగివుండేదీ? అన్నదాన్ని గురించి ఎవరూ ఆలోచిస్తున్నట్లు లేదు. ప్రభుత్వానికి ఏమయినా అవకాశం ఇచ్చే వారా సమ్మె నాయకులు? వారు రెచ్చగొట్టిన సమ్మె పరిణామాల ఫలితంగా వచ్చే కల్లోలాన్ని అదుపులో ఉంచగలిగేవారా? మొదలయిన వన్నీ తర్జన భర్జన చేయాల్సి వుంటుంది.

అయినా ప్రభుత్వానికి కక్ష తీర్చుకోవాలన్న తలంపు లేదు. అత్యధిక సంఖ్యాక సమ్మెకారులను తిరిగి పనిలోకి రానిస్తుంది.

చేసిన పనినిబట్టి శిక్షాతీవ్రత అలోచన మాత్రం వున్నది.

భద్రాద్రి ఆలయ నిర్మాణం

(1 వ పేజీ తరువాయి)

రం, వంతధారవ మందిరం ప్రధాన ప్రాకారంలోనే వుంచుతారు, యాగశాలను వున్నచోటనే వుంచుతారు. భద్రుడి గుడికి గోపురం కట్టిస్తారు.

చిత్రకూటం

ప్రస్తుతము చిత్రకూటంవుంచేచోట దక్షిణమువారి కొత్తశాలయాన్ని పుంచుతారు. పైకప్పుమీద మరో అంతస్తు కడతారు. చిత్రకూటానికి ఎదురుగావున్న స్థలములో 110 అడుగుల పొడవు 50 అడుగుల వెడల్పు గలిగి రెండు వేలమంది కూర్చునే దుపేటలుగాకొత్త చిత్రకూటాన్ని కొలనేపమందిరముగా నిర్మిస్తారు. అందులో గోడలపై రామాయణ గాథలు చిత్రాలుగా వేయిస్తారు.

గోపురాల నిర్మాణం

పడమటి వైపున దేవతామూర్తులను ఏడు గుగా కొత్తగా మెట్లుకట్టించి పడమర దిశను రాదిగోపురాన్ని నిర్మిస్తున్నారు. తూర్పుదిశను మెట్లు కట్టిస్తారు. శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా కట్టిన గోపురానికి పునాదిరాయి వేసిన చోట ద్వారాన్ని బంధించి గోడ కడతారు. మళ్ళీ ఇద్వారంపై పువస్తాయి.

కల్యాణమండపం

కల్యాణోత్సవం జరిగే గుట్టమీదపర్వులారామగా 280 అడుగులవ్యాసంతో కల్యాణ మండపం కడతారు. మండపానికి చుట్టూ స్తంభాలు పూర్తి సేందుకు మెట్లు కడతారు. ఇరవై మెట్లు ఎక్కి వెళ్ళాక వచ్చే కల్యాణమండపం ఎత్తు 80 అడుగులు వుంటుంది. కల్యాణమండపం పదహారుమందుడుగుల 3 అంగళాల పొడవు అంటే వెడల్పు వుంటుంది.

ఉద్యానవనాలు

కల్యాణమండపసమీపంలో పుష్కరిణి మరో ఏర్పాటు అవుతోంది. భద్రగిరి, రంగనాయకులమెట్ట, తులసి వనం, గోదావరిగట్లు కల్యాణమండపం సమీపములో ఉద్యానవనాలు పెంచుతారు.

ధర్మశాలలు

భద్రాద్రి, తిరుపతి, తిరుమలిశాడ, అన్నవరం దేవస్థానముల పక్షాన ఇతర సంస్థల భక్తులపక్షాన అంబుత్రం వుంచే వైపు కొత్తధర్మశాలల కెలగుస్తాయి. వున్న ధర్మశాలలు గూడా సరిగా ఉపయోగపడేటట్లు చూడాలని, పర్ణశాలదగ్గర గోదావరినది, శ్రీ కోదండ రామస్వామి గుడిని కొనివేయకుండా వంటనే చర్య తీసుకోవాలని చిరకాలముగా భక్తులు కోరుతున్నారు.

సంప్రదాయం, శాస్త్రం

దేవాలయ ఉద్ధరణసంఘం ఆలయ పునర్నిర్మాణంలో ఎంతవరకు పాత దాన్ని పడగొట్టవచ్చు? గర్భాలయం శిల్పులు శిల్పనిపుణులు చెప్పినట్లు వినాలా? కాదా! అనే విషయాలు మీద సంఘం ఆలోచిస్తుంది. రాష్ట్ర దేవాదాయ శాఖ ఎంతో భక్తితో కట్టించిన అలయాలను పడగొట్టకుండా వున్నదానిలో మంచి మరమ్మతులు చేయాలని కొందరు అన్నారు. తిరుపతిలో ఆనందనిలయానికి మరమ్మతులు చేశారు భద్రాచలంలోని గర్భాలయాన్ని తుట్టుకోవడానికి ఆటోపణ వుండకూడదనీ అక్కడ అనందనిలయాన్ని పునర్నిర్మాణంచేస్తే ఇక్కడ పైకంనిలయాన్ని ఎందుకు మళ్ళీ కట్టరాదని మరి కొందరు అన్నారు. అంటే గానీ ఏ ఆలయం కట్టినదీ కట్టినట్లు వుంచాలనీ? మళ్ళీ కట్టకూడదా అని ఈ వర్గమువారు ప్రశ్నిస్తున్నారు.

శాస్త్రవేత్తల సలహా అవసరం

శాస్త్రము, సంప్రదాయం తమకు తెలియక పోలేదనీ, వున్న ఆలయాన్ని పూర్తిగా పడగొట్టి కట్టడము మంచిదనీ అన్నదే భక్తులు ఇచ్చిన సామ్యపరాణింపు, సార్థకత వుంటుందనీ ఉద్ధరణ సంఘం నిర్వాహకులు అంటున్నారు. దేవతా మూర్తుల మూల విరాణీలను కదలించేది లేదుగనుక గర్భాలయాన్ని పడగొట్టి పునర్నిర్మాణం చేసినా ఫరవాలేదని వారిభావనా.

దేవాలయోద్ధరణ సంఘము వారు ఏ ఒకరిద్దరు ఆగమ శాస్త్ర వేత్తలతో సంప్రదించడంతోనే తృప్తి చెందరాదనీ మందు శాస్త్రాలు, గోపురాలు, గట్టకుంటూ పోతే ఎందుకైనా మంచిదనీ కొందరు సూచిస్తున్నారు. తీవ్రవిమర్శలలో కొందర పడకుండా తీర్పులు ఆంధ్ర దేశములోను, దక్షిణ దేశములోనే నాగ యావద్భారత దేశములోని ప్రఖ్యాతులైన ఆగమ శాస్త్రవేత్తల సమావేశం ఏర్పాటుచేసి వారి నిర్ణయం ఏదిఅయితే దాని ప్రకారం ఆలయ పునర్నిర్మాణం కొనసాగించాలని కొందరు సంప్రదాయవాదులు వ్యక్తపరిచారు. బల్లయిర

సేనల నిష్క్రమణం

(1 వ పేజీ తరువాయి)

రాదని కాము సమితిని కోరుతున్నట్లు బెల్జియం విదేశాంగమంత్రి స్పేయిరీ నేడు ప్రకటించారు. కాంగోలో జరిగిన దురంతాల గురించి అంతర్జాతీయ దర్యాప్తు చేయించాల్సిందిగా కూడా బెల్జియం కోరుతుందన్నారు. ఆయుధాలతో పోరిక కాక కాంగో చేరినట్లు తెలిసిందని, ఇటువంటి చేరికలను తాము సహించమని, సమితి కార్యదర్శి గనుక కోళ్యం చేసు కోకపోతే తామే ఈ వ్యవహారం పరిష్కరిస్తామని తెలిపారు. కటాంగాను గురించి ఇప్పటికి గురించి అడగగా, కాంగో బహిష్కరణ బెల్జియం గుర్తిస్తుందని, కటాంగాలో శాంతి భద్రతలున్న సంగతి మాత్రం తెలుసనీ, అయినా కటాంగా ప్రజలే సమాచిత నిర్ణయం చేసుకోవాలని చెప్పారు.

బెల్జియం పోలీసులు కూడా కాంగో అధ్యక్షుడు, ప్రధాని, విదేశ మంత్రులతో వుండడం మరి విమర్శించారు.

సమితి సైన్యం: బ్రిటన్ వైఖరి

భద్రతామండలి శాశ్వతసభ్యులు ఐదుగురిలో ఏదేశంలోనూ సైన్యమూ కూడా కాంగోలో వుండరాదనే బ్రిటన్ అభిప్రాయపడుతోందని లండన్‌లో విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

కాంగో ప్రజల పోరాటాన్ని బలపరుస్తూ బెల్జియం జోక్యాన్ని నిరసిస్తూ చైనా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

కటాంగా ముఖ్యమంత్రి మోంబే ఎవారిపాలయ్యారో జాలు దగ్గరపడ్డాయని మూర్కొడియా ఒక శ్రీ ప్రకటన కన్న చేసింది. ఇంతవరకు కటాంగా విడిపోవటాన్ని ఏదేశమూ గుర్తించలేదని తేలిన్నది. కలసవాసుల రక్షణలో మోంబే నిర్లక్ష్యంగా వుండేదని తెలిపింది.

కాంగోలోని బహిష్కృత పురుషా సామ్రాజ్యం కాదాలని ప్రధాని కేంద్రం కాదాలని ముఖ్యమంత్రి శ్రీ మోంబే ఒక పత్రికతో టెలిఫోన్‌లో సంభాషిస్తూ సూచించినట్లు తెలిసింది. ఫెడరల్ ప్రభుత్వస్థాపనకు సుముఖత వెల్లడించారట.

కాంగోరిపబ్లిక్ స్వాతంత్ర్యం

బ్రాజవిల్, జూలై 19: (ఫ్రెంచి) కాంగో రిపబ్లిక్ ఆగస్టు 15 వ స్వాతంత్ర్యం ప్రకటించనుమని తెలిసింది. ఫ్రాన్సుతో సంప్రదాయాలపై ఆరోజునే సంతకాలు జరుగుతాయి.

అమెరికా విమానోదంతం

రష్యా ఆక్షేపణకు బ్రిటన్ తిరస్కృతి

అంతర్జాతీయ వాయు మండలంలో విమానవిహారం దురాక్రమణకాదని జవాబు

మాస్కో, జూలై 19: అమెరికన్ బాంబర్ విమానం ఆర్. బి-47ను రష్యా కూల్చివేసిన సంఘటనగురించి రష్యా పంపిన పత్రంలోని ఆరోపణలను ఖండిస్తూ బ్రిటన్ సమాధానం అందజేసింది. ఈ వ్యవహారంలో బ్రిటన్‌కు సంబంధం ఉన్నదన్న సోవియట్ ఆరోపణను తిరస్కరించింది.

బోలీకి బళ్ళడటం మంచిదా! కాదా! అనే మీ మాటకు సమాధానం. రాసుకోడం ఎంతో ధక్కితో కట్టించిన అలయాలను పడగొట్టకుండా వున్నదానిలో మంచి మరమ్మతులు చేయాలని కొందరు అన్నారు. తిరుపతిలో ఆనందనిలయానికి మరమ్మతులు చేశారు భద్రాచలంలోని గర్భాలయాన్ని తుట్టుకోవడానికి ఆటోపణ వుండకూడదనీ అక్కడ అనందనిలయాన్ని పునర్నిర్మాణంచేస్తే ఇక్కడ పైకంనిలయాన్ని ఎందుకు మళ్ళీ కట్టరాదని మరి కొందరు అన్నారు. అంటే గానీ ఏ ఆలయం కట్టినదీ కట్టినట్లు వుంచాలనీ? మళ్ళీ కట్టకూడదా అని ఈ వర్గమువారు ప్రశ్నిస్తున్నారు.

శాస్త్రవేత్తల సలహా అవసరం

శాస్త్రము, సంప్రదాయం తమకు తెలియక పోలేదనీ, వున్న ఆలయాన్ని పూర్తిగా పడగొట్టి కట్టడము మంచిదనీ అన్నదే భక్తులు ఇచ్చిన సామ్యపరాణింపు, సార్థకత వుంటుందనీ ఉద్ధరణ సంఘం నిర్వాహకులు అంటున్నారు. దేవతా మూర్తుల మూల విరాణీలను కదలించేది లేదుగనుక గర్భాలయాన్ని పడగొట్టి పునర్నిర్మాణం చేసినా ఫరవాలేదని వారిభావనా.

దేవాలయోద్ధరణ సంఘము వారు ఏ ఒకరిద్దరు ఆగమ శాస్త్ర వేత్తలతో సంప్రదించడంతోనే తృప్తి చెందరాదనీ మందు శాస్త్రాలు, గోపురాలు, గట్టకుంటూ పోతే ఎందుకైనా మంచిదనీ కొందరు సూచిస్తున్నారు. తీవ్రవిమర్శలలో కొందర పడకుండా తీర్పులు ఆంధ్ర దేశములోను, దక్షిణ దేశములోనే నాగ యావద్భారత దేశములోని ప్రఖ్యాతులైన ఆగమ శాస్త్రవేత్తల సమావేశం ఏర్పాటుచేసి వారి నిర్ణయం ఏదిఅయితే దాని ప్రకారం ఆలయ పునర్నిర్మాణం కొనసాగించాలని కొందరు సంప్రదాయవాదులు వ్యక్తపరిచారు. బల్లయిర

మిత్రులు కోవిందజోడ పేలా మాకో మరుగుజోడు పేలిస్తూ ఇలా తేల్చాడు.

"నీకుయిలా నీ మిత్రులు మాత్రులు మాకూ కాంతియుతంగానే కాలం గడుపుతుపోతూంటే కోపపడుతుంటున్నారు. భవిష్యత్తుకాలానికి నీకలలూ సుఖవంతాంతి ఆశిస్తే మింగల్పుకాలుకే అర్థ. మరుసం ఇదివరకు ఒకసారి అనుకున్నట్లుగా నీలుబడి ఆకారానికి నీవిదివరకు పూసిలోకే పంతో అభివృద్ధి పొందించే కారం.

కేవలం శ్రమకలం శూన్యయాత్ర శ్రీ మార్కిలన్ ప్రసంగిస్తూ కెనరీంపులకు ప్రదేశాలకు లోనిపోయిం బ్రిటన్ కన్న మిత్రులకు దూరం కాలేదన్నాడు. ఈ లేఖ సభ్యుల భావాలకు ప్రతిబింబమని భావిస్తున్నాడు. ప్రస్తుత పత్రికాశక్తి పదాలను ఇందుకు అన్నివైపులవారూ సహకరించాలని గోరంతలు కొండంతలు చేయరాదని కోరాడు.

ఏరుశనగ ఎగుమతి

కొలంబో, జూలై 18:—వేరుశనగ గింజల ఎగుమతికి ఆదనపు కోటాలను కేటాయిస్తున్నట్లు ఎగుమతుల కొరకుంటు ఫీజ్ కంట్రోలర్ ప్రకటించారు.

ఈ ప్రకారం కొలంబో ప్రాంతపరిధి ఎగుమతిలో మూడింట 20 శాతంవరకు మరి పైన చదవకు ఎగుమతికి అనుమతి అడుగుతుంది. అదికాకా వ్యాపారం చేసే కారా సంస్థలకు మాత్రమే. అయితే వేరుశనగ ఉత్పత్తి కారులు సంతోషపడేలా, 1956,57,58 లలో ఏ సంవత్సరంలోనైనా కనీ ఎక్కువ పరిమాణంలో ఎగుమతి చేసారో అన్న ప్రాంతపరమైన ఎగుమతికి ఇదివరలో అనకారం కేటాయిస్తే మరుసటి సమాచారం కోరా సంస్థలు చేస్తారు. ఈ ఎగుమతులు తిరిగి లోగా జరగాలి.

తిరుపతి పరిసరాలలో ఇచ్చిన సమాచారం ఇలా వున్నది: 1000 ఎకరాలు, అంటే లోపు అయితే 25 టన్నులు, 1001-10000 అయితే 50 టన్నులు, 10 వేల ఎకరాలకు పైబడి వుంటే 100 టన్నులు.

ది ఇండియన్ బ్యాంకు లిమిటెడ్
(హెడ్ ఆఫీసు: మద్రాసు)
ప్రకటన
పై బ్యాంకు బ్రాంచీలు ఆంధ్ర మరియు కేరళ ప్రదేశాలలో వారికి కొరుకుగా తెలిపిన తేదీలలో ప్రారంభింపబడును:
(i) విశాఖపట్నం (ఆంధ్రప్రదేశ్)... 25-7-60
(ii) విల్లింగ్‌డన్ ఐలెండ్ (కొచ్చిన్) 28-7-60
(కేరళ రాష్ట్రం)
జి. ఎస్. సుందరం,
మేనేజరు.

మెర్ క్యు రీ
అనేవే మంచి రకము
పెన్సిల్సు
అనేక రకములలో, రంగులలో ముఖ్యమైన పొడవు లన్నిటిలో దొరకును.
THE MADRAS PENCIL FACTORY
STRINGER'S STREET, MADRAS

నంలిన
రోష్
పగలకు మరియు రాత్రులకు పూర్తి ఉపశమనము కలిగిస్తుంది.
SIROLIN
"ROCHE"

ట్రంక్ టెలిఫోన్ తగ్గింపు రేట్లు
1960 జూలై 1 వ తేదీనుండి అమలు

వేళ	రేటు
00.00 నుండి 05.00 గం.	పూర్తిరేటు
05.00 నుండి 06.00 గం.	పూర్తిరేటులో 40%
06.00 నుండి 09.00 గం.	పూర్తిరేటులో 70%
09.00 నుండి 19.00 గం.	పూర్తిరేటు
19.00 నుండి 22.30 గం.	పూర్తిరేటులో 70%
22.30 నుండి 24.00 గం.	పూర్తిరేటులో 40%

పై రేట్లు ఆదివారాలు, టెలిగ్రాఫ్ సెలవు రోజులలో తప్ప మిగతా రోజులలోనే

ఆదివారాలు, టెలిగ్రాఫ్ సెలవు రోజులలో ఛార్జీలు

00.00 నుండి 07.00 గం.	పూర్తిరేటు
07.00 నుండి 24.00 గం.	పూర్తిరేటులో 50%

తంతి-తపాలా శాఖ
DA 60/134

కాన్‌టాబ్
కర్పూరతైల
మాత్రలు
జలుబు నివారణకు
అద్భుత మైన తక్కువ
వైద్యుల సంప్రదాయం వారిది

విక్టో వెపాడ్
మాగ్నటోలు మరియు ఇగ్నిషన్ స్పేర్లు
సిగిల్ సర్వీసులు
ఇతర మాగ్నటోలకు తగిన ఇగ్నిషన్ మోడర్నైజర్లు అభించును

ఒక సుమధుర సంగీతం వరకు గ్యారంటీ ఇవ్వగలదు
గదులు పట్టియుండు మెరిసే క్లప్పు
అత్యధికమైన రీతిలో
నీటి గొట్టము
బాగవటం సంటి
మెత్తగా గ్రాపే పాకే గల
అందరు విద్యుత్ ఛాంపియన్ సు
తయారు చేయువారు:
గుజరాత్ ఇంపెక్సు
ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి

నేరస్థులకు ఆశ్రయం ప్రోత్సహించినా కఠిన శిక్ష

పంజాబులో ఆర్డినెన్స్

చండీఘర్, జూలై 19: నేరస్థులుగా పేర్కొనబడిన వారికి ఆశ్రయ మిచ్చిన వారినీ, ప్రోత్సహించిన వారినీ, ఆశ్రయం చేసిన వారినీ కఠిన శిక్షకు అర్హులుగా ప్రకటిస్తూ పంజాబు గవర్నర్ నేడు ఒక ఆర్డినెన్సు జారీ చేశారు.

అధ్యక్షుని ఆజ్ఞాదం పొందిన దీని పేరు పంజాబ్ క్రిమినల్ (సవరణ, ఆర్డినెన్సు. దానివల్ల (1) నేరస్థులను పాచీ అరెస్టుజరగకుండా చేసినా (2) క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 87 వ సెక్షన్ క్రింద పారిపోయిన వారు కోర్టులో హాజరు కావాలని కోర్టువారి ప్రకటనను తృణీకరించినా, (3) క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 144 వ సెక్షనును తృణీకరించే ఉద్దేశం కలిగించినా, ప్రోత్సహించినా (4) విచారణ జేస్తున్న అధికారులకు తప్పు నేర్లు చెప్పినా తప్పు చిరునామాలు ఇచ్చినా తెలిసి తెలిసి తప్పుగా చెప్పినా శిక్షకు పాత్రులవుతారని ఆర్డినెన్సు హెచ్చరిస్తున్నది.

సిఆర్. పి. సి. 107 వ నిబంధన క్రింద జారంటు జారీఅయిన వ్యక్తికి ఏ విధమైన సహకారాన్ని ఇచ్చినా, సిఆర్. పి. సి. 87 వ నిబంధన క్రింద కోర్టులో హాజరు కావాల్సిందని పున్న వారంటును తృణీకరించి కోర్టులో హాజరు కాకపోయినా, తన వ్యక్తిత్వాన్ని గురించి విచారణాధికారికి తప్పు సర్టిఫికేటు ఇందజేసినా, ఈ ఆర్డినెన్సు వల్ల నేరుగా పరిణామాలు కలుగుతాయి. లేక అపరాధం కానీ, లేక రెండూ కానీ విధించబడవచ్చు.

సిఆర్. పి. సి. 144 వ నిబంధన సవరించి జారీ అయ్యే ఏ ఉత్తరువు పైనా ఉల్లంఘించమని ప్రోత్సహించిన వారికి ఒక సంవత్సరం శిక్షు, లేక అపరాధము లేక రెండూ విధించటానికి ఆర్డినెన్సు అధికారం ఇస్తున్నది.

ఈ ఆర్డినెన్సు ముఖ్యోద్దేశ్యాలను వివరిస్తూ పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ పత్రికా విలేఖరులతో ఇలా అన్నారు:

"రాజకీయంగా ఆందోళన చేసేవారు పవిత్ర స్థానాలైన ఆరాధ నాలయాలను తమ రాజకీయ కార్యక్రమాలకు ఆలవాలంచేసుకొని వాటి పవిత్రతకు చేటు తీసుకొని తప్పుతున్నారు. ఈ అవకరం తప్పకపోతే ఇకముందు ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా చూడటం ప్రభుత్వం బాధ్యత అవుతుంది.

"ఈ ఆర్డినెన్సు ఏ ఒక్క వ్యక్తికీ వ్యతిరేకమైనదికాదు. ఇది ఏ ఒక్క పక్షానికీ వ్యతిరేకమైనదికాదు. ఇది ఏ ఒక్క మతానికీ వ్యతిరేకమైనదికాదు. ఇది ఏ ఒక్క రాజకీయ పక్షానికీ వ్యతిరేకమైనదికాదు. ఇది ఏ ఒక్క సంఘానికీ వ్యతిరేకమైనదికాదు. ఇది ఏ ఒక్క వ్యక్తికీ వ్యతిరేకమైనదికాదు. ఇది ఏ ఒక్క సంస్థక

ప్రణాళికలకు ప్రజా సహకారం

సప్తాహోత్సవాలలో మంత్రి రంగారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 17: ప్రణాళిక, సమాచార శాఖలమంత్రి శ్రీ పి.రంగారెడ్డి గత సంవత్సరము వివిధ అభివృద్ధి పథకాల క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 47కోట్లు ఖర్చు పెడుతుంది" అని పర్జన్వార్ ఆంధ్రయువతి మండలిలో శనివారం "ప్రణాళికా సప్తాహం" కడపటి దినం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు.

ముందుతరాల వారి శ్రేయస్సుకై అమలుజరుపబడుచున్న ప్రణాళికలను, తద్వారా దేశ్రమూలి వృద్ధిని ప్రజలు సరిగా అర్థము చేసుకొని ప్రభుత్వంతో సహకరిస్తేనే ప్రణాళికలు విజయవంతం కాగలవని మంత్రి శ్రీ రంగారెడ్డి చెప్పారు. ప్రణాళికా సప్తాహంయాత్రము జరుపటం చాలదు. ప్రజలు ఉత్సాహంగా ప్రణాళికల్లో పాల్గొనాలి.

ప్రణాళికా ప్రచార సప్తాహాన్ని విజయవంతంగా జరిపినందుకు ముఖ్యమంత్రి సమాచార డైరెక్టరును, సమాచార శాఖనిబ్బందిని అభినందించాడు. ప్రణాళికా సప్తాహ ఉత్సవాలు ప్రజల్లో తగిగింత ఉత్సాహాన్ని కలుగజేస్తాయని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు. వివిధరంగాలలో రాష్ట్రప్రభుత్వం సాధించిన అభివృద్ధిని సమీక్షిస్తూ, ప్రణాళికలు భారీఎత్తున తయారుచేయబడినందున ప్రజల సహకారాన్ని పూర్తిగా పొందుటకు జాగ్రత్త అవసరమని ముఖ్యమంత్రి చెప్పారు.

అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ సి. నరసింహం "ప్రభుత్వం ద్వితీయ సంవత్సర ప్రణాళికను విజయవంతంగా జరుపుతున్నది. ప్రణాళిక కాలంలో 18 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించే మూడవ పంచవర్ష ప్రణాళికను అమలుజరుపనున్నది" అన్నారు.

శ్రీ నరేంద్ర లూథర్ వందనసమర్పణ తెలియజేశారు.

ప్రణాళికా సప్తాహ ఉత్సవాలలో పాలు పొందినవారు వారిచే అలంకరింపబడిన శకటానికి మొదటి బహుమానం లభించింది.

హైదరాబాద్ మేయరు చిన్న ప్రణాళిక సప్తాహం సందర్భంగా పురపాలక సంఘం వారు ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ పథకాభివృద్ధి ముఖ్యంగా ప్రణాళికపై ఆధారపడి వుంది. ఈ ప్రణాళిక పథకాలను విజయవంతంగా పూర్తిచేయటం ప్రజల బాధ్యత" అన్నారు. మూడవ ప్రణాళిక కాలంలో ప్రభుత్వం నిర్ణయించుకున్న ఆహారధాన్యాలను పండించటం ప్రభుత్వ కోరిక అని మేయరు శ్రీ రోషన్ అలీ ఖాన్ అన్నారు.

మాజీ మేయరు శ్రీ కృష్ణస్వామి ముదిరాజు కూడా ఉపన్యసించారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ సి. యస్. శాస్త్రి మూడవ ప్రణాళిక కాలంలో పట్టణాభివృద్ధికై పురపాలక సంస్థ వివిధ పథకాలను తీయారు చేసినదని చెప్పారు.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జన్మదినోత్సవం

నరసారావుపేట, జూలై 16: స్థానిక కాంగ్రెసు కార్యకర్తలు బాణాసంపంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కె. వెంకటరెడ్డి అధ్యక్షతన ఏంజెల్ టాకీస్‌లో సమావేశమై పెక్కు తీర్మానాలు చేశారు. అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిని ఈప్రాంతానికి ఆహ్వానించాలని, ఆర్థిక మంత్రి శ్రీ కోసు బ్రహ్మానందరెడ్డి 62 వ జన్మదినోత్సవం జరపాలని కూడా తీర్మానించారు. స్థానిక మునిసిపల్ హైస్కూలు అభివృద్ధికి రెండు లక్షలకు పైగా సంకలనం చేయించినందుకు, ఇదివరకే ఆక్రమించివున్న కాలువదార్లకు పోరంబోకు భూములు ఇప్పించినందుకు ఆర్థికమంత్రిని అభినందించారు.

అస్సాంలో ప్రశాంత పరిస్థితి

షిలాంగ్, జూలై 18: అస్సాం రాష్ట్రమంతటా శాంతి భద్రతలు వ్యాపించి వున్నాయనీ, పరిస్థితి అదుపులో వుందనీ గత రెండు రోజులలోను ఏ జిల్లానుండి ఏ పెద్దసంఘటనా జరిగిందని వార్తలు రాలేదనీ రాష్ట్రప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. పోలీసులు తుంటరులను అరెస్టు చేస్తున్నారనీ, పునరావాస సహాయ కార్యక్రమాలు పురోగమిస్తున్నాయనీ కూడా అదే ప్రకటనలో తెలియచేయబడింది.

జూలై 16 వ తేదీ రాత్రి గోలాఘాట్ ప్రాంతంలోని ఒక గ్రామంలో మూడు సందర్భాలలో కత్తిదాడులు జరిగాయని తెలుస్తున్నది. రాత్రి వేళలందు గోలాఘాట్‌లో కర్ఫ్యూ అమలులో వుంది. తమ గృహాలను విడి వెళ్ళిన వారిలో చాలమంది తిరిగి తమ తమ గృహాలు చేరుకుంటున్నారు. విద్యార్థుల తదితరుల సంఘాలు కల్లోలిత ప్రాంతాలలో శాంతి ప్రచారం చేస్తూ కొందరి కుల భద్రతకు అన్ని హామీలూ యిచ్చి వారిని వారివారి గృహాలకు తిరిగి రమ్మని విజ్ఞప్తి చేస్తున్నారు.

"అస్సాం లోయపై అరిక దిగ్బంధం"

కలకత్తా, జూలై 18: అస్సాంలోయ పైన ఆర్థికదిగ్బంధం అనే నినాదంతో కొందరు జనసంఘం బాలంటీరు వేసుకుండుండం విమానాశ్రయంనుండి అస్సాంకు బయలుదేరుతున్న సరుకుల విమానాన్ని ఆపటానికి ప్రయత్నించగా పోలీసులు అరెస్టుచేశారు. అస్సాంలో బెంగాలీలు హింసింపబడినందుకు ప్రతిగా జనసంఘ వాలంటీర్లుయీరోజుకు పూనుకున్నారు.

చిత్తూరుజిల్లా రాజకీయ భేటీ

చిత్తూరు, జూలై 18: చిత్తూరు జిల్లా రాజకీయ మహాసభ ఈనెల 26 వ తేదీన చిత్తూరు తపోవనంలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన జరుగుతుంది. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ పాల్గొని ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరోత్తమరెడ్డి, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణరాజు, విద్యామంత్రి పట్టాభి రామారావుగార్లు ఈ సభలలో పాల్గొంటారు.

ప్రాణాలు తీస్తున్న లారీ ప్రమాదాలు

డ్రైవర్లదురుసు: మంగళగిరివద్ద ఒకరి మరణం: ఒక డాక్టరుకు గాయాలు

(స్వకీయ విలేఖరి)

మంగళగిరి, జూలై 17: చాలా కాలంగా గుంటూరు నాదెండ్లమీద రహదారి ప్రమాదాలు హెచ్చుగా జరుగుతున్నాయి: ప్రాణహానిని కూడా సంభవిస్తున్నది. ఈ ప్రమాదాల నివారణకు గాను సత్వరమే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, అందులోను బండ్లు వేగాన్ని అదుపులో వుంచాలని, గుంటూరు రోడ్డును బండ్లకు, ప్రయాణీకులకు విడి విడి ప్రయాణాలకు తగినంత వెడల్పు చేయించాలని ఈప్రాంతీయులు పదే పదే కోరుతున్నారు.

కాంగ్రెస్ కార్యకర్త, మంగళగిరి తుయ్య ఆసుపత్రి వుద్యోగి అగు జంజనం నరశింహం (వయస్సు 35) పని లోనికి ప్రవేశించుటకు ఈరోజు తెల్లవారు జామున సైకిలుమీద వెళ్ళుచుండగా విజయవాడవైపునుండి వస్తున్న ఒకలారీ (ట్రావెలర్సు) బంగళాబద్ద (ట్రంకురోడ్డు) మీద "ఢీ" కొన్న ఫలితంగా ఆయన వెంటనే మరణించారు. లారీ డ్రైవర్ లారీతో సహా పారారయ్యాడు.

ఈ సందర్భంలో మంగళగిరి టవున్ పోలీసువారు శవ పంచాయతీ జరిపి శవ పరీక్ష నిమిత్తం శవమును మంగళగిరి ఆస్పత్రికి పంపారు. పరారు కాబడిన లారీ, డ్రైవరుల నిమిత్తం పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ప్రమాదంలో మరణించిన జంజనం నరశింహ్యం చాలా కాలము కాంగ్రెసు, చేనేత కాంగ్రెసులలో ప్రచారం చేసేవారు. ఇతనికి ప్రభుత్వం రాజకీయ బాధితుడు క్రింద చీరాల వద్ద రోంపేరు భూమి 5 ఎకరములు మాగాణి యిచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

గుంటూరుకు చెందిన ఒక డాక్టరు (వయస్సు 80) పెదకాకాని వద్ద మునగల పెనిగళ్ళ గ్రామములో రోగులను చూచుకొని తిరిగి గుంటూరుకు మోటారు సైకిలుమీద వెళ్ళుచుండగా, పెదకాకాని వద్ద ట్రంకురోడ్డు మీద ఒక వైపులో విజయవాడ వైపునుండి వస్తున్న ఒకలారీ "ఢీ" కొన్నది. మోటారు సైకిలుమీద వెళ్ళిచున్న డాక్టరుకు తీవ్రమైన గాయాలు తగిలినవి. గాయపడిన ఆయనను పెదకాకాని ఆసుపత్రిలో ప్రథమ చికిత్సజరిపి, వెంటనే గుంటూరు జనరల్ ఆసుపత్రికి పంపారు. పెదకాకాని గ్రామస్థులు లారీని నిలుపుదలచేసి వెంటనే గుంటూరు పోలీసువారికి తెలియపరచారు.

పొట్టిపాడు వద్ద లారీ ప్రమాదం ఇరువురి గాయాలు

హనుమాన్ జంక్షన్ జూలై 15: విజయవాడటు ఏలూరు గ్రాండు ట్రంకు రోడ్డుపై పొట్టిపాడు గ్రామానికిదగ్గరలో విజయవాడవైపు ఒకబస్సు వెనకఒకటి వెళ్లుచున్న లారీలు గుద్దుకొనుటవల్ల వెనుక లారీలోనున్న వారిలో డ్రయివరుకు, హనుమాన్ జంక్షను వాస్తవ్యులు శ్రీ శేషమురాజుగారికి ప్రమాదపైన గాయాలు తగిలినవి. శ్రీ రాజుగారు విజయవాడ గవర్నమెంటు ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(స్వ. వి.)

లారీపంద పశువులు బలి

పోన్నూరు, జూలై 18: ఇవ్వటినుండి ఇనుపరాళ్లను కాకువారునకు పోసున్న లారీ నిన్నటి ఉదయం ఇచ్చటికి సమీపంలో మరియమ్మనపాలెం అనే గ్రామం వద్ద రోడ్డుపై పోతున్న ఆ గ్రామపు పశువుల మందపై నిండులారీని తోలుటచే రెండు ఎనుములు పదహారు ఆవులు చచ్చిపోయాయి. మరికొన్ని పశువులకు అంగవైకల్యం కలిగింది. లారీడ్రైవరును అరెస్టుచేశారు.

రిజర్వు బాంకు సిబ్బంది జీతాలు

ప్రాతిపదికి వేతనం నాలుగోవంతు పెంచాలని విజ్ఞప్తి

బొంబాయి, జూలై 18: ప్రాథమిక వేతనంలో 25 శాతానికి సమానమైన వేతనాన్ని తాత్కాలికంగా సహాయం హెచ్చించాలనీ అఖిల భారత రిజర్వు బాంకుఉద్యోగుల సంఘం తరఫున ఏక సభ్య బాంకి విచారణ సంఘానికి నివేదించి బడింది. న్యాయమూర్తి కె. టి. దేశాయ్ యీ సంఘంలోని ఏకైక వ్యక్తి.

జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోయినందున యీ విధమైన పెంపుదల న్యాయమైనదనిరిజర్వుబాంకుఉద్యోగుల తరఫున శ్రీ జి. యస్. నరగోలేకర్ విచారణ సంఘానికి నివేదించారు. రిజర్వుబ్యాంకు యిదివరలో హెచ్చించిన కనకవుభత్యాలను గురించి ప్రస్తావిస్తూ జీవన వ్యయంతో సంబంధం లేకుండా ఆ హెచ్చించటం జరిగిందని వివరించి తాత్కాలిక సహాయాన్ని చేయాల్సిన ఆవుసరాన్ని వివరించారు.

శాసనసభ సచివాలయానికి స్వాతంత్ర్యం

సభాపతితో ముఖ్యమంత్రి చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19: శాసనసభ సచివాలయానికి ఎగ్జిక్యుటివ్‌తో సంబంధంలేని స్వతంత్రతాశాఖగా పనిచేసేందుకు వీలుగా నిర్మించే విషయమై ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇవాళ మధ్యాహ్నం సభాపతి శ్రీ కాళేశ్వరంతోను సమాలోచనలు జరిపారు.

ఈ విషయం శాసనసభలో ప్రస్తావనకు వచ్చినప్పుడు ఈ విషయం పరిశీలించవలసిన సమస్యేనని ముఖ్యమంత్రి అంగీకరించారు.

కె.సి. కాల్వకింద కొత్త నీటి తీర్వు రేట్లు

కోయిలకుంట్లతాలూకా రైతుసభలో విమర్శ

కోవలకుంట్ల, జూలై 18: కర్నూలు-కడప కాల్వకింద భూముల రకమునుబట్టి ఇంతవరకు నీటితీర్వు ఎకరాకు 6 రూపాయలనుంచి 9 రూపాయలవరకుండేది. ఇప్పుడు దీనిని రద్దుచేసి రెండు తరిపంటలకు 22-8-0 ఒక తరి పంటకు 15 రూపాయలు, పారుదల పుంజకు 10 రూపాయలు చొప్పున వసూలుచేస్తున్నారు. కె. సి. కాల్వ పునర్నిర్మాణం వల్ల భూముల విలువ పెరిగిందని అభివృద్ధిపన్ను ఎకరాకు 400-500 రూపాయలు 20 సంవత్సరాలమీద వెల్లించాలంటున్నారు.

ఇది అన్యాయమని, ఇది కొత్త ప్రాజెక్టుకాదని, నూరు సంవత్సరాల నాటిది కనక పాతతీర్వురేట్లు అమలుజరగాలని, మూడు సంవత్సరాల వరకు మాత్రమే నీరుపెట్టుకున్న భూములకు పన్ను వేయాలని కోవెలకుంట్ల తాలూకా రైతుమహాసభ వారు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ముదిగేడులో జరిగిన ఈసభకు శ్రీయం. వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతవహించారుపదుకొన్నాల్గు గ్రామాల రైతులు ఈ సభకు హాజరయ్యారు.

తాలూకాలో పాలేరు, కుందూనదుల వెంటవున్న గ్రామాలకు లిఫ్టు ఇరిగేషన్ సౌకర్యం కలిగించాలని, భీముని పాడునుంచి గుర్లా దుర్తివరకు మంజూరు అయిన విద్యుద్దీపపథకాన్ని అమలు జరిపించాలని, తాలూకా సహకార మార్కెటింగ్ సంఘంద్వారా ఎగువుల సప్లయి జరిపించాలని కూడా తీర్మానించారు.

శ్రీ జి. వి. కొండారెడ్డి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీ నీలం రామచంద్రయ్య, యం. వెంకటసుబ్బారెడ్డి ప్రసంగించారు. కోడుమూరు శాసనసభ్యులు అబ్బూరి సీతారామరాజు ప్రసంగించారు. తాలూకా రైతు సంఘానికి శ్రీయుతులు జి. వి. కొండారెడ్డి (అధ్యక్షుడు) కరణం అయ్యపురాజు (ఉపాధ్యక్షుడు) వి. రామదాసు (కార్యదర్శి) యస్. బుల్సన్ పాషా (సహాయకార్యదర్శి) మరి ఏడుగురు సభ్యులతో కార్యవర్గం ఏర్పడింది.

విజయవాడ కమిషనర్ కృషి

న్యాయవాదుల సంఘం ప్రశంస

విజయవాడ, జూలై 17: ఈ పట్టణాన్ని పారిశుద్ధ్యపరిచేందుకు పురపాలక సంఘ ప్రత్యేకాధికారి, కమీషనర్ అయిన శ్రీ అజీత్ సింగ్ చేస్తున్న కృషిని మెచ్చుకుంటూ విజయవాడ న్యాయవాదుల సంఘం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కాలువగట్లపై ఆక్రమణలను తొలగించి, మురికివాడల నిర్మూలనకు ప్రత్యేకాధికారి తలపెట్టిన కార్యక్రమాన్ని సమర్థించాలని ఈ సంఘం రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

రైల్వే స్లీపర్ల చోరీ: ఏడుగురి అరెస్టు

ఒంగోలు, జూలై 17: రైల్వే ఆవరణంనుంచి 80 స్లీపర్లు దొంగిలించుకుపోయి ఎడ్లబండ్లపై తీసుకొని పోతున్న ఏడుగురు వ్యక్తులను ఒంగోలు రైల్వే పోలీసులు అరెస్టు చేశారు.

ఇంకా దర్యాప్తు జరుగుతోంది.

(స్వ. వి.)

కాన్‌స్టాబ్
గర్భనిరోధక
మాత్రలు
అతి సమర్థక సైపది
వైద్యుల సంతోషదాయక కానుక



Printed and Published for Moorvam Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Pattika Press, 6 & 7 Thambu Chetty Street, Madras 1. Editor: S. Sambhasivarao. Phone: Madras 2544 & 21248, Hyderabad 4888.